RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

https://netimanadesam.com/

సంపుటి :21 సంచిక 54 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి సోమవారం 23-2-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, తిథి ॥షష్ఠి ఉ॥ 10.03, భరణి సా ॥5.33, వర్జ్యం తె॥4.44 - 06.14, దుర్ముహూర్తం మ॥12.36-1.21, శుభ సమయం మ॥ 1.30-3.00, రాహుకాలం ఉ॥7.30-9.00, సూర్యోదయం ఉ॥ 6.34, సూర్యాస్తమయం సా॥ 5.55 గం॥

అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రారంభించిన మోదీ

ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

2లో

## ఏఐ సమిట్‌లోనూ ముర్కి రాజకీయాలు

### -మేరఠ్ సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ



**మేరఠ్: ఫిబ్రవరి 22:** ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమిట్‌లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. గ్లోబల్ ఈవెంట్ ఏఐ సమిట్‌ను కాంగ్రెస్ తన ముర్కి రాజకీయాలకు వేదికగా మార్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. యూపీలోని మేరఠ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఏఐ సమిట్‌లో విదేశీ అతిథులు కూర్చున్న వేదిక వద్దకు కాంగ్రెస్ నాయకులు అర్ధనగ్నంగా వచ్చి గందరగోళం సృష్టించారని తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రజల దృష్టిలో దిగజారారని.. ఇంకా ఇటువంటి పనులు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసే పనిలో కాంగ్రెస్ తీరిక లేకుండా ఉందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈవిధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని ప్రధాని విమర్శించారు. రాజకీయ విభేదాల కంటే వారు వ్యక్తిగత శత్రుత్వంపైనే దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో తనను, తన తల్లిని అవమానించారని.. ఇప్పుడు ప్రపంచ నేతల ఎదుట దేశాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం దేశపరువు తీయడానికి చూస్తున్నారని దుయ్యబట్టారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ యువజన విభాగమైన 'భారత యువజన కాంగ్రెస్ (ఐవైసీ)' కార్యకర్తలు నాటకీయ రీతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎగ్జిబిషన్ హాలు నంబరు-5లోకి ప్రవేశించిన దాదాపు 15 మంది కార్యకర్తలు.. చొక్కాలు విప్పి ఆందోళన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రానికి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న టీ-షర్ట్‌లు వారి చేతుల్లో కనిపించాయి. వారి చర్యల వల్ల కొంత సమయం పాటు సమావేశానికి అంతరాయం కలిగింది. అనంతరం భద్రతా సిబ్బంది వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

## గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు!

### -'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనంలో సీఎం చంద్రబాబు
### -తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు: కేంద్ర మంత్రి పెమ్మసాని
### -గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మర్చిపోలేం: కేంద్ర మంత్రి సింధియా - భారత్ నెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



**గుంటూరు, ఫిబ్రవరి 22:** వికసిత్ భారత్ సాధనలో గ్రామీణ డాక్ సేవక్‌లు ముందుండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఏ పని కావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని, పార్శిల్ పంపిణీలో గ్రామీణ డాక్ సేవక్‌లను వినియోగించుకుంటామని అన్నారు. సరైన దారి చూపిస్తే వారు అద్భుతాలు చేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులోని సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం నిర్వహించారు. ఉత్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, జోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలను కొనియాడారు.

**తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు: కేంద్ర మంత్రి పెమ్మసాని**

పోస్టల్ శాఖలో ఏపీని అగ్రస్థానంలో నిలిపినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తపాలా వ్యవస్థ మూలాలు మన మట్టిలోనే ఉన్నాయన్నారు. బ్రిటిషర్లు రాకముందే మనకు వివిధ రూపాల్లో తపాలా వ్యవస్థ ఉందని చెప్పారు. "ఆధునిక సాంకేతికత ద్వారా తపాలా సేవలు తగ్గిపోయాయి. దేశంలో తపాలాశాఖకు రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతోంది. కానీ, ఏటా రూ.13 వేల కోట్లే ఆదాయం ఉంది. రైల్వే తర్వాత ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థ తపాలా శాఖ. తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు. లోటును లాభంగా మార్చాలి. ఆదాయం ఎలా పెంచాలో ఆలోచించాలి. పోస్టల్ శాఖ పనితీరు మారాలి. కాలానుగుణంగా పని చేయాలి" అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

**గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మర్చిపోలేం: కేంద్ర మంత్రి సింధియా**

తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మరిచిపోలేమన్నారు. "గ్రామపెద్ద, డాక్ సేవక్‌ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరు. వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరా. గ్రామీణ డాక్ సేవక్‌ల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాల్లో సీట్లు వచ్చేలా చూశా. తపాలాశాఖలో పార్శిల్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. పార్శిల్, మెయిల్ నెట్‌వర్క్‌లో వేగం పెరగాలి. గ్రామీణ డాక్ సేవక్‌లకు ఈ-స్కూటర్లు ఇచ్చేలా చూస్తాం" అని జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. 50

**భారత్ నెట్‌తో ప్రభుత్వం ఒప్పందం**

భారత్ నెట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో.. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా సమక్షంలో భారత్ నెట్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంవోయూపై సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు ఫైబర్ ఇంటర్నెట్ లక్ష్యంగా మిగతా 2లో..

## క్రీడల ప్రోత్సాహానికి మౌలిక వసతులు

### -శాప్ చెస్ లీగ్ ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్
### -విజేతలకు సర్టిఫికెట్‌లు, మెడల్స్ అందజేత




**తిరుపతి, ఫిబ్రవరి 22(నేటి మనదేశమ్ ప్రతినిధి):** క్రీడల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని, నైపుణ్యం గల విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడలలో పాల్గొంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శాప్ చెస్ లీగ్ ముగింపు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు శ్రీధర వర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్‌లు, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నాయని, శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాస్కెట్ బాల్, బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్ కోసం గతం కంటే మెరుగైన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడలకు మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటలు విద్యార్థులలో పోటీతత్వంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తోడ్పాటును అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అతి తక్కువ జనాభా ఉన్న దేశాలలో ఎక్కువ శాతం ఒలింపిక్స్ విజేతలుగా నిలుస్తున్నారని, దాదాపు 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశం నుండి మరిన్ని పథకాలు సాధించాల్సిన మిగతా 2లో..



## కాణిపాకం ఆలయాన్ని 'ప్రసాద్' పరిధిలోకి తీసుకొచ్చేందుకు కృషి

### -వరసిద్ధుని సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**కాణిపాకం, ఫిబ్రవరి 22(నేటి మనదేశమ్ ప్రతినిధి):** పర్యాటక, ఆలయాల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'ప్రసాద్' పథకం పరిధిలో కాణిపాకం ఆలయాన్ని చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో కలిసి ఆయన దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రికి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఆలయ ఛైర్మన్, ఈవో, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, ప్రపంచ స్థాయి పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. భగవంతుడి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## మన టెక్నాలజీ చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి

### -మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



**ఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఏఐ సమిట్ ప్రపంచ దేశాలను ఆకర్షించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ సమిట్‌లో ముఖ్యంగా రెండు భారత ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని పేర్కొన్నారు. జంతువుల చికిత్సకు.. వాటిని ట్రాక్ చేయడానికి ఏఐను వినియోగించడం, భారత పురాతన గ్రంథాలు, జ్ఞానాన్ని సంరక్షించడానికి ఏఐను ఉపయోగించడం చూసి ప్రపంచ నేతలు ప్రశంసించారని ప్రధాని అన్నారు. ఆదివారం 131వ 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధన, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ సహా అభివృద్ధి చెందుతోన్న సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ భారత్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. మన యువత తమ ఆవిష్కరణలతో దేశ కీర్తిని ఉన్నత శిఖరాలను తీసుకువెళ్లే శక్తిని కలిగి ఉందని ప్రశంసించారు. ఈ సదస్సు ద్వారా వివిధ దేశాల నేతలకు, టెక్ దిగ్గజాలకు మన యువత ప్రతిభను, నూతన ఆవిష్కరణలను స్వయంగా చూపించే అవకాశం లభించిందన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యతను దృష్టిలో పెట్టుకొని వస్తువుల ఉత్పత్తి, సేవలు ఉండాలని దేశంలోని తయారీదారులు, స్టార్టప్‌లకు సూచించారు. అలాగే సైబర్ నేరాలపై ప్రధాని మోదీ హెచ్చరించారు. డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**ఆ చిన్నారి నలుగురికి జీవనదాత**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్‌ను ప్రధాని గుర్తు చేసుకున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన తమ చిన్నారి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన ఆమె తల్లిదండ్రులను ప్రశంసించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. దీనివల్ల ఆ చిన్నారి నలుగురికి జీవనదాతగా మారిందన్నారు. ఇటువంటి ఘటనల వల్ల దేశంలో అవయవ దానంపై అవగాహన పెరుగుతోందన్నారు.

## దేశంలో దాడులకు ప్రణాళికలు

### -ఉగ్రముఠా అరెస్టు



**ఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు అనుమానిస్తున్న ఉగ్ర ముఠాను ఢిల్లీ పోలీసులు ఆదివారం తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో పాటు, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థలతో వీరికి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అరెస్టు అయిన ఆరుగురిలో బంగ్లాదేశ్‌కు చెందిన వారు ఉన్నారని..వారు నకిలీ ఆధార్ కార్డులను వాడుతున్నట్లు గుర్తించామన్నారు. పలు ఉగ్ర సంస్థల హ్యాండ్లర్లతో వీరు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అనుమానితులను మిజానూర్ రెహమాన్, మహమ్మద్ షబాత్, ఉమర్, మహమ్మద్ లిటాన్, మహమ్మద్ షాహిద్ మొహమ్మద్ ఉజ్జల్‌లుగా గుర్తించామన్నారు. మరోవైపు ఉగ్రవాదులతో సంబంధం ఉన్న ఇద్దరు అనుమానితులను బెంగాల్లో అరెస్ట్ చేశారు. విదేశీ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరు దేశంలో భారీ స్థాయిలో ఉగ్రదాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. వారి నుంచి 8 ఫోన్లు, 16 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫోన్‌లలోని డేటా ఆధారంగా దర్యాప్తు చేపట్టామన్నారు. ప్రజలను మతం పేరుతో రెచ్చగొట్టే విధంగా ఢిల్లీలోని బహిరంగ ప్రదేశాల్లో అతికించిన పోస్టర్ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న క్రమంలో వీరిని గుర్తించామన్నారు. ఈ ఉగ్రముఠాతో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు ఉగ్రవాదుల హతం

**జమ్మూకశ్మీర్, ఫిబ్రవరి 22:** కిష్త్వాడ్‌లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు. వారికి జైషే మహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురి మృత దేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని చెప్పారు. భద్రతా ఏజెన్సీల ప్రాథమిక అంచనాల ప్రకారం మృతుల్లో ఒకరిని జైషే మహమ్మద్ కమాండర్ సైఫుల్లాగా భావిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే నిఘావర్గాల సమాచారం ఆధారంగా భద్రతా బలగాలు కిష్త్వాడ్‌లో ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే చత్రూ బెల్ట్‌లోని పాసెర్‌కుట్ ప్రాంతంలోని ఓ గుడిసెలో ఉగ్రవాదుల ఆచూకీని గుర్తించాయి. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టు బెట్టాయి. గుడిసెలో మంటలు చెలరేగడంతో మృతదేహాలు కాలిపోయాయి. ఘటనాస్థలం నుంచి రెండు ఏకే-47 రైఫిల్స్, ఇతర పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. కరడుగట్టిన ఉగ్రవాది సైఫుల్లా దాదాపు ఐదేళ్ల క్రితం జమ్మూకశ్మీర్‌లోకి చొరబడినట్లు సమాచారం. అప్పటినుంచి స్థానికంగా యాక్టివ్‌గా ఉన్నాడు. 2024 జులైలో నలుగురు సైనికుల మృతికి కారణమైన దాడి సహా అనేక ఘటనలకు సూత్రధారి అనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అనేక ఎన్‌కౌంటర్‌ల నుంచి తప్పించుకున్నాడు.

## నాలుగేళ్లుగా యుద్ధం.. !

### -4.5 లక్షల మందిపైగా సైనికులు మృతి



**రష్యా, ఫిబ్రవరి 22:** రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఎంతకూ తెగడం లేదు. అమెరికా మధ్యవర్తిత్వంలో కొంత కాలంగా చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో పురోగతి లభించడం లేదు. డాన్‌బాస్‌ను తమకే వదిలేయాలని మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని కీవ్ స్పష్టం చేస్తోంది. యుద్ధం మొదలై ఈ నెల 24కు నాలుగేళ్లు పూర్తవుతున్న వేళ కొన్ని కీలక అంశాలను గమనిస్తే.. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీని ఓడించేందుకు నాటి సోవియట్ యూనియన్ 'గ్రేట్ పేట్రియాటిక్ వార్'లో భాగంగా 1,418 రోజులు పోరాడింది. ఇప్పుడు రష్యా దండయాత్ర ప్రారంభమై.. ఈ ఏడాది జనవరిలోనే 1,418 రోజులు దాటేసింది. మొదట్లో కీవ్‌ను స్వాధీనం చేసుకుని అనుకూల సర్కారును నియమించేందుకు మాస్కో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. నాలుగేళ్లవుతున్నా ఇప్పటికీ ఫలితం ఎటూ తేలడం లేదు. 2014లో ఆక్రమించిన క్రిమియా సహా 20 శాతం ఉక్రెయిన్ భూభాగం ప్రస్తుతం రష్యా నియంత్రణలో ఉంది. ప్రత్యర్థి భూభాగంలో చొచ్చుకెళ్లే విషయంలో మాస్కోకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. గత రెండేళ్లలో దొనెట్స్క్ ప్రాంతంలోకి దాదాపు 50 కి.మీ మాత్రమే వెళ్లగలిగింది. పోక్రోవ్స్క్ నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు గత రెండేళ్లుగా రోజుకు సగటున 70 మీటర్ల చొప్పున మిగతా 2లో..

## అమెరికాలో హిందువులే విద్యాధికులు



**హ్యూస్టన్, ఫిబ్రవరి 22:** అమెరికాలో అత్యంత విద్యాధిక మతవర్గం హిందువులేనని ప్యూ రీసెర్చ్ సెంటర్ విడుదల చేసిన ఒక సర్వే నివేదిక వెల్లడించింది. యూదులు అత్యంత విద్యాధికుల జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు. వివిధ మతవర్గాల స్థితిగతులపై 2023-24లో నిర్వహించిన రిలిజియస్ ల్యాండ్‌స్కేప్ సమగ్ర సర్వే (ఆర్ఎల్ఎస్)లో వెలువడిన గణాంకాల ఆధారంగా ఈ అధ్యయన నివేదిక వెలువరించారు. అమెరికాలో నివసిస్తున్న ప్రతి 10 మంది హిందువుల్లో ఏడుగురు.. అంటే 70% మంది పట్టభద్రులు కాగా యూదుల్లో 65% మందికి బ్యాచిలర్స్ డిగ్రీ ఉన్నట్టు గుర్తించారు. అమెరికా మొత్తం జనాభాలో పట్టభద్రులు సరాసరిన 35% మాత్రమే. జాతీయ సరాసరి కన్నా ఎక్కువ శాతం మంది ముస్లింలు, బౌద్ధులు, సనాతన క్రైస్తవులు, సాధారణ ప్రొటెస్టెంట్ క్రైస్తవులు పట్టభద్రులుగా ఉన్నట్టు సర్వేలో తేలింది. ఇవాంజెలికల్ ప్రొటెస్టెంట్లు, కేథలిక్కులు జాతీయ సరాసరి కన్నా తక్కువ సంఖ్యలో పట్టభద్రులైనట్టు వెల్లడైంది. హిందువులు, ముస్లింలు, బౌద్ధుల్లో అత్యధికులు ఉన్నత విద్యాభ్యాసం కోసమే అమెరికాకు వస్తున్నందున వారిలో పట్టభద్రుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు సర్వే తెలియజేసింది. దీనికోసం 2023-24 మధ్య 36,908 మందిని ప్రశ్నించారు.

ఆదర్శాన్ని అంటిపెట్టుకొనే ఉండండి. ముందుకుసాగండి. చిన్న చిన్న పొరపాట్లను పట్టించుకోకండి. కార్యరణరంగంలో దోషాలనే దుమ్ము రేగవలసిందే.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# నయా నియంతృత్వంలో

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రింకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తెల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10 శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాలంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాంతో బెదిరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతగా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2న.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జీలు స్పష్టం చేశారు. అయితనా జడ్జీల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు కూడా కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామని. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

## శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర: నిమ్మల

**పాలకొల్లు, ఫిబ్రవరి 22:** శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర పన్నారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆక్షేపించారు. రసాయనాల మిశ్రమంతో లడ్డూలు తయారు చేశారని మండిపడ్డారు. శ్రీవారి పటాలను ప్లకార్డుల రూపంలో మండలిలో ప్రదర్శించడం దారుణమన్నారు. ప్రసాదాల్లో కుంభకోణానికి పాల్పడిన వైకాపాకి తిరుమలపై మాట్లాడే అర్హత లేదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రూ.4.43 కోట్ల విలువైన పనులకు నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ కొనుగోలుదారే కానీ, సరఫరాదారు కాదన్నారు.

## ప్రొద్దుటూరులో 35 తులాల బంగారం చోరీ



**ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 22:** వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో భారీ చోరీ జరిగింది. పట్టణంలోని తిమ్మయ్య కాలనీలో తాళం వేసిన ఇంట్లో 35 తులాల బంగారం, 40 తులాల వెండిని దొంగలు అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మయ్య కాలనీకి చెందిన బాలిరెడ్డి కుటుంబం శనివారం పెనికలపాడులోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు.. పగలు రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం తలుపులు తెరిచి ఉండటాన్ని స్థానికులు గమనించి ఇంటి యజమానికి సమాచారం అందించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించగా.. బీరువాలో భద్రపరిచిన బంగారం, వెండి వస్తువులు కనిపించలేదు. ఇతర వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. దీంతో పోలీసులకు వారు సమాచారం అందించారు. సీఐ కొండారెడ్డి, ఎస్సై సంజీవరెడ్డి తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇంట్లోని వేలిముద్రలతో పాటు పలు ఆధారాలను క్లూస్‌టీమ్ సేకరించింది. ఈ చోరీ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## హిందువుల మనోభావాలంటే వైకాపా వారికి లెక్కేలేదు: పల్లా

**విశాఖపట్నం,ఫిబ్రవరి 22:** వైకాపా అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నేతలకు దేవుడంటే భయం, భక్తి లేవని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. హిందువుల మనోభావాలంటే వారికి లెక్కేలేదన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ మార్గదర్శకత్వంలో శ్రీవారి ఫొటోలతో రాజకీయం చేసే నీచానికి దిగజారారు. దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారు. శ్రీవారి పరకామణి కేసు నిందితుడు రవికుమార్‌తో రాజీ చేసుకున్నారు. తితిదే నిధులను దారిమళ్లించారు. తిరుపతి నగరపాలక సంస్థ పేరిట రూ.కోట్లు దోచేశారు" అని పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.

## రాజమహేంద్రవరంలో పలువురికి అస్వస్థత

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 22:** రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు ప్రాంతంలో పలువురు ఒకేసారి అనారోగ్యం బారిన పడటం కలకలం రేపుతోంది. స్థానిక చౌడేశ్వర నగర్, స్వరూప్‌నగర్‌లలో బాధితులు అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. వారిలో కొందరికి కిడ్నీలు పాడైనట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతంలో రోజూ ఓ వ్యక్తి వచ్చి పాలు పోసేవాడని, ఆ పాలు తాగిన వారంతా ఇలా అనారోగ్యం బారిన పడినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న వైద్యశాఖ అధికారులు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలతో అనారోగ్యానికి కారణాలు, వివరాలు సేకరిస్తున్నారు. కోరుకొండ మండలానికి చెందిన పాలు పోసిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

## భూమనను శ్రీవారు వదిలిపెట్టరు: శాప్ ఛైర్మన్

**విజయవాడ, ఫిబ్రవరి 22:** తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వేంకటేశ్వర స్వామి వదిలిపెట్టబోరని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. భూమన తన స్వార్థ రాజకీయాల కోసం స్వామివారిని పణంగా పెడుతున్నారని మండిపడ్డారు. స్వామి వారితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. 365 రోజులూ స్వామి వారిపైనే ప్రెస్‌మీట్లు పెట్టడం భూమనకు తగునా?అని ప్రశ్నించారు. స్వామివారిని అడ్డం పెట్టుకొని రూ.కోట్లు దండుకున్నారని ఆరోపించారు. గుడిని, హుండీని, ప్రసాదాలను, చివరికి స్వామివారికి సమర్పించిన తలనీలాలను కూడా దోచేశారని దుయ్యబట్టారు.

## ఐపీఎస్ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

**అమరావతి, ఫిబ్రవరి 22:** ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్, 1969లోని రూల్ 3 (3) ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. సునీల్‌కుమార్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం, వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసుతో పాటు అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వ్యవహారంలో సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

## వధువుని కిడ్నాప్ చేసిన మాజీ ప్రేమికుడు

**బోలంగీర్, ఫిబ్రవరి 22:** వివాహం జరిగిన రోజే నవ దంపతులకు ఓ షాకింగ్ ఘటన ఎదురైంది. పెళ్లి తంతు పూర్తయిన అనంతరం వధూవరులు ఇంటికి వెళ్తుండగా.. వధువును మాజీ ప్రేమికుడు కిడ్నాప్ చేయడం కలకలం రేపింది. ఈ ఘటన ఒడిశాలోని బోలంగీర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరిబందు పటేల్‌కు కంటామల్‌కు చెందిన యువతితో ఆదివారం ఉదయం వివాహం జరిగింది. పెళ్లి కార్యక్రమం అనంతరం వారు వరుడి ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యంలో వారి వాహనాన్ని వధువు మాజీ ప్రేమికుడు అడ్డుకున్నాడు. తన అనుచరులతో కలిసి పెళ్లి కుమారుడి కుటుంబసభ్యులను బెదిరించారు. అంతేకాకుండా పెళ్లికొడుకిని తుపాకీతో బెదిరించి వధువును బలవంతంగా తీసుకెళ్లాడు. హరిబందు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కిడ్నాపైన పెళ్లికుమార్తె ఆచూకీకి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## మెట్రో పిల్లర్‌పై 'సుభాష్'.. రక్షించిన అగ్నిమాపక బృందం



**కొచ్చి, ఫిబ్రవరి 22:** దాదాపు రెండు వారాలుగా మెట్రో పిల్లర్‌పై చిక్కుకుపోయిన పిల్లిని అగ్నిమాపక బృందాలు తీవ్రంగా శ్రమించి కిందకు దించిన ఘటన కేరళలోని కొచ్చిలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొచ్చిలోని జవహర్ లాల్ నెహ్రూ మెట్రో స్టేడియం పిల్లర్‌పై రెండు వారాలుగా ఓ పిల్లి చిక్కుకుపోయింది. పిల్లర్‌లపై పిల్లి బిక్కుబిక్కుమంటూ తిరుగుతుండడాన్ని గమనించిన స్థానికులు జంతు సంరక్షణ బృందానికి సమాచారం ఇచ్చారు. శనివారం ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు మెట్రో సర్వీసులు ముగిసిన తర్వాత రాత్రిపూట విద్యుత్ లైన్‌ను ఆపివేసి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. అయితే పిల్లి ఎక్కడ ఉందనే విషయం గుర్తించలేకపోయారు. ఆదివారం తెల్లవారుజామున ఓ మెట్రో పిల్లర్‌పై పిల్లి ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక బృందాలు హైడ్రాలిక్ లిఫ్ట్ ఉపయోగించి.. ఆ పిల్లర్‌పై ఉన్న పిల్లిని వలతో పట్టుకోవడానికి ప్రయత్నించాయి. కాగా పిల్లి వలలోకి రాకుండా తప్పించుకోవడంతో కొన్ని గంటలపాటు శ్రమించి దానిని సురక్షితంగా కిందకు దించారు. 'మంజుమ్మల్ బాయ్స్' సినిమాలో లోయలో జారిపడిపోయిన 'సుభాష్' పేరును స్థానిక ఆటో డ్రైవర్లు ఆ పిల్లికి పెట్టడంతో అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 54

## అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రారంభించిన ప్రధాని మోదీ



**మేరఠ్, ఫిబ్రవరి 22:** అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది అనంతరం వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు భాజపా ప్రభుత్వం రేయింబవళ్లూ పని చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగా ప్రాజెక్టుల్లో దీర్ఘకాలం జాప్యం ఉండదని, శంకుస్థాపన చేసిన తన చేతులతోనే ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. మేరఠ్ మెట్రోతో పాటు దిల్లీ–మేరఠ్‌ల మధ్య నడిచే హైస్పీడ్ 'నమో భారత్' రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం మేరఠ్ సౌత్ స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా దాదాపు రూ.12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ.. కాంగ్రెస్ హయాంలో కేవలం ఐదు నగరాల్లోనే మెట్రో సేవలు ఉండగా, తమ ప్రభుత్వ హయాంలో 25 నగరాలకు ఈ సేవలు విస్తరించాయన్నారు. దీంతో ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. దిల్లీ–మేరఠ్‌ల మధ్య 82 కి.మీ మేర నమో భారత్ కారిడార్‌ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. ఇందులో భాగంగా దిల్లీలోని సరాయ్ కాలే ఖాన్–న్యూ అశోక్ నగర్‌ల మధ్య ఐదు కి.మీ, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ సౌత్–మోదీపురం మధ్య 21 కి.మీ సెక్షన్‌లను అందుబాటులోకి తెచ్చారు. దీంతో దిల్లీ–మేరఠ్‌ల మధ్య ఆర్‌ఆర్‌టీఎస్ మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. 'నమో భారత్' రైళ్లు నడిచే సెమీ హైస్పీడ్ మార్గంలోనే మేరఠ్ సౌత్–మోదీపురం మధ్య మెట్రో రైలును ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో ఈ తరహా చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి. ఇక్కడ నడిచే మెట్రో రైలు గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీ. సమీకృత పట్టణాల మధ్య వేగవంతమైన ప్రయాణం కోసం నమో భారత్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. సాహిబాబాద్, గాజియాబాద్, మోదీనగర్ నుంచి దేశ రాజధానికి వేగంగా చేరుకునేలా ఈ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. వీటి మధ్య నడిచే సెమీ హైస్పీడ్ రైళ్లు గరిష్ఠంగా గంటకు 180 కి.మీ వేగంతో నడిచేలా రూపొందించారు. ప్రస్తుతం సగటున 90 కి.మీ వేగంతో రైళ్లను నడిపిస్తున్నారు.

## శరద్ పవార్‌కు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

**దిల్లీ, ఫిబ్రవరి 22:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అస్వస్థతకు గురయ్యారు. ఆయనను పుణెలోని రుబీ హాల్ ఆసుపత్రికి తరలించినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. తీవ్రమైన దగ్గు, గొంతు ఇన్‌ఫెక్షన్‌తో ఇటీవల ఆసుపత్రిలో చేరిన శరద్ పవార్‌ను వారం క్రితం తిరిగి ఇంటికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మళ్లీ ఆసుపత్రిలో చేర్చినట్లు తెలుస్తోంది. ఆయన డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శరద్ పవార్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలియాల్సి ఉంది. కొన్ని రోజులుగా పవార్ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆయన కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే తెలిపారు.

## ట్రంప్ ఎస్టేట్‌లోకి చొరబాటు.. దుండగుడి కాల్చివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నివాసంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఫ్లోరిడాలో ఉన్న ఆయన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడటం కలకలం రేపింది. దీంతో వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అతడిని హతమార్చారు. ఈ ఘటన సమయంలో ట్రంప్ దంపతులు వైట్‌హౌస్‌లోనే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్లోరిడా పామ్ బీచ్‌లో ఉన్న 'మార్ ఎ లాగో' ఎస్టేట్‌కు అధ్యక్షుడు ట్రంప్ వారాంతంలో వస్తుంటారు. ఇక్కడ కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. శనివారం అర్ధరాత్రి సమయంలో ఓ దుండగుడు ఎస్టేట్ నార్త్ గేట్ నుంచి ప్రవేశించాడు. అతడి చేతిలో ఆయుధంతో పాటు ఇంధనం క్యాన్ ఉన్నట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమై మట్టుబెట్టినట్లు సీఐఏతోపాటు పామ్ బీచ్ పోలీసులు వెల్లడించారు. అతడి వయసు 20 నుంచి 25 మధ్య ఉండవచ్చని.. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హత్యకు గతంలోనూ ప్రయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై హత్యా యత్నం జరిగింది. ఆ ఘటనలో మరణం నుంచి తృటిలో తప్పించుకున్నారు. అనంతరం కొన్ని నెలలకు.. పామ్ బీచ్ గోల్ఫ్ కోర్సులో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.

## అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు.. పలువురి మృతి

**అఫ్గానిస్థాన్, ఫిబ్రవరి 22:** ఉగ్రవాదులే లక్ష్యంగా అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు చేపట్టింది. పాక్–అఫ్గాన్ సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో పలువురు అఫ్గాన్ పౌరులు మృతిచెందారు. ఇటీవల తమ దేశంలో జరిగిన ఆత్మాహుతి దాడుల నేపథ్యంలో దాడులు నిర్వహించినట్లు పాక్ పేర్కొంది. నంగర్హార్, పాక్టికా ప్రావిన్స్‌లలో శనివారం అర్ధరాత్రి దాటాక తమ పౌరుల నివాసాలపై పాక్ బాంబులతో దాడి చేసిందని, ఈ ఘటనలో డజన్ల కొద్దీ చనిపోయారని అఫ్గాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనను పాకిస్థాన్ ధ్రువీకరించింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఏడు టెర్రరిస్ట్ క్యాంపులపై దాడులు చేపట్టినట్లు ఆ దేశ సమాచారశాఖ మంత్రి తరార్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పాకిస్థానీ తాలిబాన్, దాని అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఐసిస్ అనుబంధ గ్రూప్‌పై సైతం దాడి చేసినట్లు తరార్ పేర్కొన్నారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో మసీద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని తామే చేసినట్లు ఐసిస్ ప్రకటించుకుంది. ఈ ఘటనలో 31 మంది పాక్ పౌరులు మృతి చెందగా, 161 మంది గాయపడిన విషయం తెలిసిందే.

## పెళ్లికి గంటల ముందే అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య

**జోధ్‌పూర్, ఫిబ్రవరి 22:** రాజస్థాన్ జోధ్‌పుర్‌లోని ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఒకే రోజు పెళ్లి కావాల్సిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపింది. వివాహ ముహూర్తానికి కొన్ని గంటల ముందే వీరిద్దరూ ఆత్మహత్య చేసుకోవడం ఆ కుటుంబంలో తీవ్ర వేదన మిగిల్చింది. జోధ్‌పుర్‌లోని మనై గ్రామానికి చెందిన శోభ (25), విమల (23)ల వివాహం ఒకే రోజు జరిపించేందుకు నిర్ణయించిన కుటుంబ సభ్యులు.. ఫిబ్రవరి 21న ముహూర్తం నిశ్చయించారు. పెళ్లి కోసం ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ముందు రోజు చేసే కార్యక్రమాలు పూర్తయ్యాక ఇద్దరు పెళ్లి కుమార్తెలు నిద్రకు ఉపక్రమించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో వారిద్దరి ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతదేహాలను ఇంటికి తీసుకొచ్చిన కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఈమేరకు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పురుగు మందు తాగడం వల్ల ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమికంగా నిర్ధరించిన పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహారెడ్డి అలియాస్ గంగన్నతోపాటు సుమారు 20 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు సమాచారం. ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసుల ఎదుట వారు లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. దేవ్‌జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీకి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

## పార్శిల్‌లో పుర్రె, ఎముకలు

**చెన్నై, ఫిబ్రవరి 22:** పార్శిల్‌లో మనిషి పుర్రె, ఎముకలు వచ్చిన ఘటన చెన్నైలోని ప్యారిస్‌లో కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్యారిస్‌లోని ఓ దుకాణంలో వ్యాసర్పాడికి చెందిన శ్రుతి అనే మహిళ పని చేస్తున్నారు. ఆ దుకాణం సెక్యూరిటీ వద్దకు ఓ వ్యక్తి వచ్చి.. శ్రుతికి ఈ పార్శిల్ వచ్చిందని ఇచ్చి వెళ్లాడు. అనంతరం ఆమెకు సెక్యూరిటీ ఆ కవర్‌ను తీసుకెళ్లి ఇవ్వగా.. అది తనది కాదని.. తీసుకునేందుకు నిరాకరించింది. దీంతో దుకాణ యజమాని అందరి సమక్షంలోనే పార్శిల్ తెరిచి చూశాడు. అందులో మనిషి పుర్రె, ఎముకలు, విభూది ఉండడం చూసి.. అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## క్రీడల ప్రోత్సాహానికి మౌలిక వసతులు

అవసరం ఉందన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో విలువిద్య క్రీడాకారులు, తమిళనాడు నుండి చెస్ క్రీడాకారులతో పాటు మన తెలుగు రాష్ట్రాల నుండి పి.వి.సింధు, సైనా నెహ్వాల్ లాంటి క్రీడాకారులు పథకాలు సాధించారన్నారు. తల్లిదండ్రులు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాకారు ప్రాధికార సంస్థ ఎన్. శశిధర్, సిబ్బంది, శాప్ సిబ్బంది సభ్యులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు!

భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై ఏపీ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో డిజిటల్ సేవల విస్తరణకు భారత్ నెట్ సహకారం అందించనుంది. దేశ వ్యాప్తంగా 5 లక్షల గ్రామాల్లోని ఇళ్లకు ఫైబర్ కనెక్షన్ లక్ష్యంతో భారత్ నెట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ఏపీలో ఏబీపీ అమలుకు రూ.2,432 కోట్లు విడుదల చేసేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. దీని కోసం ఏపీబీఐఎల్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వాహక నౌక ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధి– ఏపీ అంగీకారంతో నిధులిచ్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు చేపట్టింది. ఏపీలోని 13,426 పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికులు రూపొందిస్తున్నారు. తొలిదశలో 1,692 పంచాయతీల్లో నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, రెండో దశలో 11,254 గ్రామాల్లో కనెక్టివిటీ పూర్తి చేయనున్నారు.

## నాలుగేళ్లుగా యుద్ధం.. !

ముందుకు సాగుతోంది. రష్యా పురోగతి నత్తనడకలా ఉందని నాటో చీఫ్ మార్క్ రుత్తే ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరువైపులా మృతి చెందిన, గాయపడిన, కనిపించకుండా పోయిన సైనికుల సంఖ్య సుమారు 20 లక్షలుగా ఉంటుందని అంచనా. అమెరికాకు చెందిన 'సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' మాత్రం ఈ సంఖ్య 18 లక్షలుగా ఉందని పేర్కొంది. రష్యా సైనికులు 3.25 లక్షల మంది, ఉక్రెయిన్ సైనికులు 1.40 లక్షల మంది మృతి చెందినట్లు తెలిపింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అత్యంత వినాశకరమైన యుద్ధం ఇదే.

**దాడుల్లో డ్రోన్లదే కీలక పాత్ర..!**

యుద్ధాల విషయంలో చరిత్రలో తొలిసారి డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా రష్యా రోజూ వందలాది డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్ నుంచి తప్పించుకునేందుకు ఫైబర్ ఆప్టిక్ డ్రోన్లను వదులుతోంది. మరోవైపు.. ఉక్రెయిన్ సైతం వీటినే నమ్ముకుంది. గతంలో 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్' పేరిట ప్రత్యర్థి వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. సీ–డ్రోన్లతో అనేక రష్యన్ యుద్ధనౌకలను ముంచేసింది. నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ అగ్రరాజ్యం డెడ్‌లైన్ విధించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల వెల్లడించారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.



## ప్రత్యామ్నాయం లేక.. పాట్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాహు కేతు సర్ప దోష నివారణ పూజల కోసం ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. వారాంతపు రద్దీ కారణంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో మహా ద్వారం లోపల నిర్వహించే రూ 2,500, రూ.5వేల టికెట్ల ద్వారా నిర్వహించే రాహు కేతు పూజలు రద్దు చేశారు. దీంతో మహాద్వారం బయట నిర్వహించే రూ.1500 రాహు కేతు పూజలు చేయించుకోవడానికి భక్తులు పోటెత్తారు. ఇక్కడి మండపం చిన్నది కావడం, ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించని కారణంగా భక్తులు అవస్థలు తప్పలేదు.

## ఘనంగా రంజాన్ ప్రార్థనలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఒక్కపొద్దు దీక్షలు చేస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా కఠినమైన ఈ దీక్షలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఏడు మసీదులు ప్రత్యేక ప్రార్థనలతో కళ కళ లాడుతున్నాయి. నెల రోజులు పాటు రోజు ఐదు దఫాలు నమాజు చేయడం, ఉపవాస దీక్షలు ముగింపు సమయంలో ప్రత్యేక ప్రార్థనలతో మసీదుల వద్ద సందడి నెలకొంది. దీక్షల ముగింపు సమయంలో సామూహిక ప్రార్థన చేసి దీక్షలు విరమించి గంజితో పాటు ఆహార పదార్థాలతో ఇఫ్తార్ తీసుకుంటున్నారు.

## బలిజ భవనం ప్రారంభం



**తొట్టంబేడు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తి బలిజ సమాజ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆదివారం స్థానికంగా బలిజ భవనం శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సమాజ పెద్దలు, వందలాది మంది బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల నడుమ పునాదిరాయి వేసిన బలిజ సంఘ సభ్యులు. ఈ భవనం సమాజానికి విద్య, ఉపాధి, సామాజిక కార్యకలాపాల కేంద్రంగా మారుతుం దన్నారు. నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి, బలిజ సమాజానికి మరింత సేవ చేయాలన్నది వారి ఆకాంక్ష. చారిత్రాత్మక క్షణాన్ని పెద్ద వేడుకగా జరుపుకున్నారు. కార్యక్రమంలో చుట్టుపక్కల మండలాలలో గల బలిజ కులస్తులు, పెద్దలు, రాజకీయ ప్రముఖులు, పెద్ద ఎత్తున పాల్గొని వారి ఐక్యతను చాటుకున్నారు.

## ఘనంగా స్కౌట్స్ వ్యవస్థాపకుడు బేడన్ పావెల్ జన్మదినం



**శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బేడన్ పావెల్ 100వ జన్మదినోత్సవాన్ని శ్రీకాళహస్తిలోని కాసా గార్డన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు బేడన్ పావెల్ చిత్ర పటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బేడన్ పావెల్ ఆశయాలను ప్రతి ఒక్క స్కౌట్, గైడ్ నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలను కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణాధికారిణి సావిత్రి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ కుసుమకుమారి, స్కౌట్ మాస్టర్లు విద్యాసాగర్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, స్కౌట్స్, గైడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేదనారాయణ స్వామి సేవలో ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నాగలాపురంలో వెలసిన శ్రీ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీ వేదనారాయణ స్వామి ఆలయ మహా కుంభాభిషేకం పూజలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ఆలయ అర్చకులు కుంభాభిషేక మంత్ర జలంతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి మూల విరాట్ ను ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశావతారాల్లో తొలి అవతారమైన మత్స్యావతార మూర్తిగా ఇక్కడ స్వామివారు స్వయంభూ వెలిసి భక్తులను కటాక్షించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆలయానికి అనుబంధంగా మంజూరైన వేద పాఠశాలను త్వరగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతమంతా వేద ఘోష ధ్వనించేలా చేయాలని అక్కడే ఉన్న టిటిడి అధికారులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం నారాయణవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లికి కవచాలు, బెంచిలు వితరణ



**వాల్మీకిపురం, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గండబోయినపల్లి గ్రామంలో శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారికి హైదరాబాదుకు చెందిన దాసరి వెంకటేష్ వరలక్ష్మి దంపతులు, పెద్ద గుడి అమ్మవారికి కవచాలు చిన్న గుడిలో అమ్మవారికి బెంగళూరుకు చెందిన చింతకుంట వీర శివ ప్రసాద్ రెడ్డి యజ్ఞత దంపతులు కవచాలు వితరణ కావించారు. ఎర్రవాండ్లపల్లికి చెందిన డాక్టర్ కంభం సునీల్ కుమార్ రెడ్డి కంభం భాస్కర్ రెడ్డి కుమారుడు విశ్రాంత యూనివర్సిటీ ప్రొఫెసర్ వీరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షులుపులి సత్యనారాయణ రెడ్డికి 10 బెంచ్‌లకు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అమ్మవారి మీద పూర్తి విశ్వాసం నమ్మకంతో అమ్మవారి శక్తి సామర్థ్యాలు తెలుసుకొని అమ్మవారు ఆశీస్సులు ఆశీర్వాదాలు ఉడత భక్తితో అమ్మవారికి కవచాలు వితరణ చేసినట్లు దాతలు అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి ,కార్యదర్శి చక్రపాణి, సర్పంచ్ గుర్రప్ప, ఓబుల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జయరామిరెడ్డి, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, శేఖర్, ఆలయ పూజారులు ఉత్తన్న స్వామి కృష్ణప్ప పాల్గొన్నారు.

## నేటి నుండి పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**ఐరాల,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆదివారం ప్రిన్సిపాల్ కె.భీభేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఇంటర్ పబ్లిక్ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి డిపార్మెంటల్ అధికారిగా డాక్టర్ టి.బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, పరీక్షలకు ఎటువంటి ఆటంకము లేకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టడం జరిగినది. ఐరాల కేంద్రంలోని కళాశాల విద్యార్థులు, కాణిపాకం, తవణంపల్లి కళాశాలల విద్యార్థులు నిర్దేశించిన సమయానికి హాజరుకావాలని తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో మొదటి సంవత్సరం 117 విద్యార్థులు, రెండవ సంవత్సరం 132 విద్యార్థులు హాజరుకానున్నారు.

# తిరుపతి జిల్లా

## ఆత్మవిశ్వాసం పెంపొందించేవి క్రీడలే!

### - జిల్లా యువ అధికారి ప్రదీప్ కుమార్



**తిరుపతి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి జిల్లా స్తాయిలో యూత్ హాస్టల్ గ్రౌండ్‌లో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ (మై భారత్-చిత్తూరు)ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథి గా సెట్విన్ సిఇఒ డా.యశ్వంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలంటే నిరంతరం క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, మై భారత్ కమిటి మెంబర్ డా సోమ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా మలచుకోవాలని సూచించారు. గణాంకాధికారి ఎంసి బాబు రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పోటీలలో పురుషుల వాలీబాల్‌కు 16 జట్లు పాల్గొనడం విశేషమన్నారు. మాస్ అధ్యక్షులు కె జ్ఞానశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత అందరూ స్వచ్ఛందంగా మై భారత్ కార్యక్రమాలలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురుషుల వాలీబాల్ మొదటి బహుమతి ఎస్వీ యూనివర్సిటీ టీం కు రూ.6 వేల రెండో బహుమతి బాలాజీ వాలీబాల్ టీంకు రూ.4 వేల నగదు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో మాస్ అధ్యక్షులు కె.జ్ఞానశేఖర్ రెడ్డి, నాయక్, అరుణ, జూలియన్ రాజు, స్టేడియం సిబ్బంది, మై భారత్ కేంద్ర సిబ్బంది వాలంటీర్‌లు జిల్లా యువత పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి

### - మండల మీట్‌లో అధికారులకు సర్పంచ్‌లు వేడుకోలు



**రామచంద్రపురం, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీ కాలం పూర్తికా వస్తున్నది... పంచాయతీలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయండంటూ నడవలూరు సర్పంచ్ ఎన్ గణపతి రెడ్డి అధికారులను వేడుకున్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్ గణపతి రెడ్డి మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో నడవలూరు పంచాయతీ కార్యదర్శి సుమలతను ప్రత్యేకంగా వేదిక ముందుకు పిలిపించి ఎందుకు బిల్లులు పెట్టరని నిలదీయడంతో.. నా పీరియడ్లో చేసిన పనులకు స్వర్ణ గ్రామ పోర్టల్ లో బిల్లులు అప్లోడ్ చేశానని తెలిపింది. మరి కొన్ని బిల్లుల మంజూరుకు సర్పంచ్ గణపతి రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలు అందిన తరువాత ప్రభుత్వ నిబంధనల మేరకు బిల్లులు మంజూరు చేస్తామని సభ్యులకు తెలియజేస్తూ కన్నీటి పర్యంతమైంది. మహిళ కార్యదర్శిని సుమలతను మండల సర్వసభ్య సమావేశంలో గణపతి రెడ్డి ఎందుకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయరని గట్టిగా నిలదీశారు.

## సూళ్లూరుపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్



**సూళ్లూరుపేట,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సూళ్లూరుపేట ఎస్ఐగా అజయ్ కుమార్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. దొరవారిసత్రం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అజయ్ కుమార్ సూళ్లూరుపేట ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రిస్తామని, కాలేజి, స్కూల్ టైమ్స్‌లో ఆకతాయిల టీజింగ్ పైన నిఘా పెడతామని, ట్రాఫిక్ ఆక్సిడెంట్ జరగకుండా ద్విచక్రవాహనాలను నడిపేవారు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెల్మెట్ ధరించి ప్రయాణించే విధంగా వాహనదారులకు తగు సూచనలు తెలియచేస్తామని తెలిపారు. అదే విధంగా ఇసుక అక్రమంగా తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలం పరిధిలో ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపి శాలువతో సత్కరించటం జరిగింది.

## ఎల్.ఎల్.బి రీవాల్యుయేషన్ ఫలితాల తరువాత సప్లిమెంటరీ పరీక్షల నిర్వహించాలి

### - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ రమేష్‌కి వినతి

**అనంతపురం,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉమ్మడి జిల్లా ఎస్కే యూనివర్సిటీ పరిధిలో విద్యను అభ్యసిస్తున్న ఎల్.ఎల్.బి మొదటి సంవత్సరం పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిజిస్టర్ రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్కే యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ ఎల్.ఎల్.బి మొదటి సంవత్సరం రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేసిన తరువాత సప్లిమెంటరీ పరీక్షల నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాదాపు పరీక్షలు రాసి ఒకటిన్నర సంవత్సరం పూర్తి అయిన గత కొన్ని రోజుల క్రితం ఎల్.ఎల్.బి ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేశారని పేర్కొన్నారు. పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు రీవాల్యుయేషన్ ఫీజు చెల్లించడంతోపాటు సప్లిమెంటరీ ఫీజు కూడా చెల్లించారని తెలిపారు. యూనివర్సిటీ యాజమాన్యం ఈనెల 21 నుంచి ఎల్ఎల్బి మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ విడుదైనా కానీ నేటి వరకు రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేయలేదన్నారు. తక్షణమే ఎల్.ఎల్.బి మొదటి సెమిస్టర్ రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు వేల రూపాయలు యూనివర్సిటీకి చెల్లించాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. మామూలుగా సెమిస్టర్ పరీక్షల రాసిన కొద్ది రోజుల లోపే రిజల్ట్స్ విడుదల చేస్తారు కానీ ఎల్.ఎల్.బి రిజల్ట్స్ మాత్రం సంవత్సరాలు తరబడి ఉన్న రిజల్ట్స్ విడుదల చేయడం లేదు, విడుదల చేసిన కొన్ని రోజులకే సప్లిమెంటరీ పరీక్షలు షెడ్యూల్ విడుదల చేస్తున్నారు కానీ రివల్యూషన్ ఫీజు కూడా చెల్లించుకుంటున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, యూనివర్సిటీ నాయకులు సాయి ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ వర్ధంతి



**అనంతపురం,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లా తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు రెడ్డి సేవా సంఘం పెద్దలు ఏర్పాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి179వ వర్ధంతి సందర్భంగా రెడ్డి సంఘం పెద్దల ఆహ్వాన మేరకు హాజరై ఆ మహావీరుని విగ్రహంకు పూలమాలవేసి అనంతరం రెడ్డి సంఘం పెద్దలతో కలిసి ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహంను మూడు జిల్లాల అనుసంధానంగా తాడిపత్రి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన చేసిన పోరాటాలు ,త్యాగాలు మన భావితరాలకు స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, రెడ్డి పెద్దలు, రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన 243 మందికి రూ.2 కోట్ల 44 లక్షల 16,613 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతపురం లోని పల్లె నివాసంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 12 మందికి రూ.6 లక్షల 42 వేల 682 ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజవర్గంలో సుమారు 243 మందికి 2 కోట్ల 44 లక్షల 16,613 అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో "జాప్" బలోపేతానికి కృషి: ఉప్పల లక్ష్మణ్




**కడప , ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉమ్మడి కడప జిల్లాలో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) బలోపే తానికి కృషి చేయడం జరు గుతుం దని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నా రు. ఆదివారం కడప కు వచ్చిన ఆయన నగరంలోని జాప్ మీడియా సెంటర్ నందు జిల్లాలోని జాప్ నేతలతో సమావే శమ య్యా రు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లా డుతూ.. అన్నమ య్య,కడప జిల్లాలో నూతన కమి టీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. ఇందులో బాగంగా ఏప్రిల్ మొదటి వారంలో కడపలో భారీ ఎత్తున రాష్ట్ర స్థాయి సమా వేశాన్ని నిర్వహించాలని, ఇందుకు భారీగా జర్నలిస్టులను సమీకరిం చాలని చెప్పారు. జరగబోవు సమావే శంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సమస్యల పై చర్చిం చడం జరుగుతుందని చెప్పారు. జర్న లిస్టుల అక్రెడిటేషన్ కు సంబంధించి ప్రభుత్వం విడుద ల చేసిన జివో చిన్న పత్రికలకు గొడ్డలి పెట్టులా ఉందని చెప్పారు. నిభంధ నలు సడలించి ఆర్ఎన్ఐ సర్టిఫి కెట్ ఉన్న చిన్న పత్రికలకు మూడు, మాస పత్రికలకు రెండు చొప్పున అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ సమన్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. కొన్ని చోట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాల్లో క్రింది స్థాయి అధి కారులు చక్రం తిప్పుతూ తాము చెప్పిందే వేదంలా వ్యవహరిస్తున్న తీరును రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, కమీషనర్ దృష్టికి తీసుకె ళ్తామని చెప్పారు. ఈ సమావేశం లో జాప్ సీనియర్ నేత, మాజీ అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గుండ్రాతి విజయకుమార్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జార్జి, జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకటేష్, జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ వి రమణ, భరత్ కుమార్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, రామాంజనేయులు అన్నమయ్య జిల్లా నాయకులు రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ షిరిడి సాయిబాబా మందిర మహా కుంభాభిషేకం





**శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో మహా కుంభాభిషేక మహోత్సవం ఆదివారం వైభవంగా, భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాస శుద్ధ పంచమి తిథికి అనుగుణంగా ఈరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య అశ్విని నక్షత్రయుక్త వృషభ లగ్నంలో మహా కుంభాభిషేక మహోత్సవాన్ని శ్రీ చండికా పీఠం వ్యవస్థాపకులు శ్రీ సింగరాజు ప్రకాశం శాస్త్రి, శ్రీ సింగరాజు బాలసుబ్రహ్మణ్యం శాస్త్రిఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా వివిధ పూజలు, హోమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి పరివార దేవతల అష్టబంధనం, దీక్షా హోమం, ప్రతిష్ఠా హోమం, శాంతి హోమం, పౌష్టిక హోమం, నాడీ సందానం, తత్వార్చన, తత్వ హోమం, స్పర్శాహుతి, మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ఠ, మహా నైవేద్యం అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించారు. కుంభాభిషేకం అనంతరం కర్పూర నీరాజనం సమర్పించి, స్వామివారికి పంచ హారతులు అందజేశారు. అశేష భక్తజనం పాల్గొని స్వామివారిని దర్శించుకుని కుంభాభిషేక మహోత్సవాన్ని వీక్షించారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధికి కృషి

**- మంచి సేవలందించి మన్ననలు పొందాలి**

**- సోలార్ వాటర్ హీటింగ్ సిస్టమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, ఎంపి**



**పలమనేరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏరియా ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు సంయుక్తంగా ప్రకటించారు. ఏరియా ఆసుపత్రిలో ఆదివారం 6000 లీటర్ల కెపాసిటీతో ఏర్పాటుచేసిన సోలార్ వాటర్ హీటింగ్ సిస్టంను వారు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను వారు పరిశీలించి రోగులకు అక్కడ అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలు బాగున్నాయని వైద్యులు, సిబ్బంది సైతం సేవలు బాగా అందిస్తున్నారని పలువురు కితాబిచ్చారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏరియా హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రోగులకు అవసరమైన చాలా సౌకర్యాలను కల్పించడం జరిగిందని త్వరలో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన 6 వేల లీటర్ల వాటర్ హీటింగ్ సిస్టంతో రోజుకు సుమారు 300 మంది రోగులు వేడి నీళ్లను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అయితే సౌకర్యాలతో పాటు పనిచేసే వైద్యులు, సిబ్బంది మంచి సేవలు అందించినప్పుడే ఆసుపత్రికి మంచి పేరు వస్తుందని ఆ దిశగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఎంపీ సూచించారు. తదనంతరం మెరుగైన సేవలు అందించిన వైద్య సిబ్బందిని వారు అభినందించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఆస్పత్రి సూపరింటెండేంట్ మమతా రాణి, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి వైద్యులు సుబ్రహ్మణ్యం, యుగంధర్ లతో పాటు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, టీడీపీ నాయకులు కుట్టి, ఖాజా, క్రిష్ణమూర్తి, మదన్, కిరణ్, పర్వీన్, మాభాష, లోకేష్, శ్రీనివాసులు, వెంకటరమణ, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్ బాబుతోనే సాధ్యం

**- ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్తగా రాణించాలి**

**- ఈ సైకిళ్ళ పంపిణిలో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి**



**బైరెడ్డిపల్లి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భావితరాల భవిష్యత్తు బాగు చంద్ర బాబుతోనే సాధ్యమవు తుందని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొ న్నారు. బైరెడ్డిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఎలక్ట్రానిక్ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న లక్ష్యంతో విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా స్థిరంగా ఎక్కువకాలం కొనసాగితేనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు. ప్రజలు, మహిళలు ఈ విషయాన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి,సంక్షేమానికి బాటలు వేయాలన్నారు. అనంతరం స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రూ.112.50 కోట్ల బ్యాంక్ లింకేజి, శ్రీనిధి చెక్కులను అందజేశారు. అదేవిధంగా వంద మంది లబ్ధిదారులకు ఈ- సైకిళ్లను పంపిణీ చేశారు. ఇలా ఉండగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మహిళలు అపూర్వ స్వాగతం తెలియజేశారు. ఈ సైకిల్ పంపిణి అనంతరం స్వచ్ఛ రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛ రథం ఉపయోగాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మరోవైపు మసీదు అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు చేయించినందుకు మండల మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసీల్దార్ ప్రసన్న కుమార్, ఎంపీడివో ఉపేంద్ర, కూటమి నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, నాగరాజు, దిలీప్, భువన చంద్ర గౌడ్, చంద్రా రెడ్డి, అంబరీష్, పళని, అరుణ్ తదితరులున్నారు.

## ఏ.ఎస్.ఐ అశ్వత్ నారాయణకు లయన్స్ ఉత్తమ సేవ రత్న అవార్డు



**పుంగనూరు,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్నంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ ఆఫీషియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్స్ అశ్వత నారాయణ స్వామి,లయన్స్ డా.శివ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.బాలసుబ్రమణ్యం లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఉత్తమ సేవ రత్న అవార్డు అందజేశారు. పుంగనూరు అశ్వత్త నారాయణ ఎ.ఎస్.ఐగా విధులు నిర్వర్తిస్తూ ఎవరు లేకుండా అనాథలుగా మరణించిన వారికి సుమారు కొన్ని సంవత్సరాల పాటు స్వచ్ఛందగా ముందుండి సాంప్రదాయలతో పూర్తిగా దహన సంస్కారాలు నిర్వర్తిస్తూ చివరి మజిలీలో మీకు నేనున్న అంటూ అన్ని తానై నిలుస్తున్న మానవ మూర్తికి జిల్లా గవర్నర్ లయన్స్ అశ్వాత్ నారాయణ స్వామి, లయన్స్ డా. శివ, ముత్యాలు, వరదా రెడ్డి, కె.బాలసుబ్రమణ్యం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు ఉత్తమ సేవ రత్న అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్.ఐ అశ్వతనారాయణ మాట్లాడుతూ.. మాకు ఇలాంటి గుర్తింపుతో అవార్డు అందించిన లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఐతే మనిషికి మనిషి సాయం అందించడంతో పాటు ఈ ప్రపంచం లో ఎవరికీ ఎవరు లేరని ఒంటరిగా బాధపడకుండా అనాథలుగా వెళ్లకుండా వారితో చివరి మజిలీలో నైనా వారి వెంట నేన్నానని దహన సంస్కారాలు నిర్వర్తించడం నాకు దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని, దయచేసి తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాథ శరణలయాల్లో చేర్పించడం మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములుకు జన్మదిన శుభాకాంక్షలు



**పలమనేరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములుకు కాపు నాయకుడు, డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, బాస్ అధ్యక్షులు రూపేష్, జిల్లేడు అరుణ్ కుమార్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ సెలవా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోటి, జన, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నాగరత్నమ్మకు డాక్టరేట్ ప్రదానం



**పలమనేరు,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎన్. నాగరత్నమ్మకు కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం పీహెచ్.డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు విభాగం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆశావాది ప్రకాశరావుగారి రచనలపై "డాక్టర్ ఆశావాది ప్రకాశరావుగారి సాహితీ వరివస్య" అంశంపై పార్ట్ టైంలో పరిశోధన చేశారు. పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చిత్తూరు జిల్లా

## చీటీల పేరుతో మోసపోయిన బాధితులు ఎమ్మెల్యేకు మొర

**- విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించిన ఎమ్మెల్యే**



**పలమనేరు,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శాసనసభ్యుల అమరనాథ రెడ్డిని ఆదివారం సాయంత్రం చీటిల పేరిట నమ్మి మోసపోయిన వెంకట్రావ్ బాధితులు కలసి తమ గోడును వెల్లబోసుకున్నారు. పట్టణానికి చెందిన బంగారు, ఫైనాన్స్ వ్యాపారి వెంకట్రావ్ సుమారు రూ.14 కోట్లకు ఐ.పి దాఖలు చేసి పరారైన విషయం తెలిసిందే. దీంతో గత రెండు రోజులుగా పలమనేరు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది బాధితులు ఆవేదన గురవుతూ అతని ఆచూకి కోసం వెతుకుతున్నారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరై ఎమ్మెల్యే అందుబాటులో ఉన్నారని తెలుసుకున్న బాధితులు ఆదివారం ఆయన కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. దీనిపై బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని పరారీలో ఉన్న వెంకట్రావ్ ను గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన డీఎస్పీ ప్రభాకర్‌ను ఆదేశించారు. అయితే ఏదో విధంగా తమను ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతం కాగా చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతవరకు సమయమనం పాటించాలని బాధితులకు ఆయన సూచించారు. బాధితుల వెంట టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## డీకేపల్లిలో టీడీపీ 'డోర్-టు-డోర్' విజయవంతం



**కుప్పం,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కుప్పం మండలం 11వ క్లస్టర్ పరిధిలో డీకేపల్లిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సమితి ఆధ్వర్యంలో డోర్-టు-డోర్ కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ కె.కన్నన్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను నేరుగా అర్థం చేసుకుని పరిష్కారాలు చూపడం ప్రజాప్రతినిధుల బాధ్యతన్నారు కార్యక్రమంలో వేలు నబీవుళ్ళ, సుభాన్ బాబు భాస్కర్, సోమశేఖర్, సాయి కుమార్, ఉమా శంకర్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్గారు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తెలియపరచి సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## పట్ర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**పలమనేరు,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల పైన జనాభా ఉన్న పట్ర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పట్ర సంఘ నాయకులు పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద రావును ఆదివారం ఏరియా ఆసుపత్రిలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్ర కులంలోని యువత ఉపాధి పొందుటకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు అండగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో టి.ఎన్.యు.ఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జల్లా బయప్ప, కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యనారాయణ, చిత్తూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎస్.కృష్ణప్ప, జీ.వీ కృష్ణమూర్తి, కే.సుబ్రహ్మణ్యం, ఆర్.వెంకటాచలపతి, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అపోలో వర్సిటీ స్నాతకోత్సవం

**- సేవలు-సాంకేతికతలో అపోలోకు ప్రపంచ అగ్రస్థానం: డా.ప్రతాప్ సి రెడ్డి**




**చిత్తూరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యా వైభవం, అకాడెమిక్ గౌరవం, పట్టభద్రుల ఆనందోత్సాహాల నడుమ ది అపోలో వర్సిటీ ద్వితీయ స్నాతకోత్సవం శనివారం సాయంత్రం మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా.ప్రతాప్ సి.రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా. కె.ఎన్.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ డా.ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సంపాదించిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించుకోవాలని సూచించారు. 43 సంవత్సరాల క్రితం ప్రాథమిక ఆరోగ్య సేవలతో ప్రారంభమైన అపోలో సంస్థ ఈ రోజు సేవలు, సాంకేతికత, వైద్య ఫలితాల్లో ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. చిత్తూరులోని అపోలో యూనివర్సిటీ మూడు సంవత్సరాల్లోనే విశేష పురోగతి సాధించి, కొత్త కోర్సులు ప్రారంభించి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. సాంకేతికత, పరిశోధన, విలువలతో కూడిన విద్యే భవిష్యత్తుకు బాటవేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలోనే లక్షలాది హృదయ శస్త్రచికిత్సలు నిర్వహించి అపోలో అగ్రస్థానంలో ఉందని, ప్రోటాన్ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్సలో దేశానికి దిశానిర్దేశం చేస్తోందని వివరించారు. ముఖ్య అతిథి డా.కె.ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర అధ్యయనం, సాంకేతిక పరిజ్ఞానం, నైతిక విలువలను సమన్వయం చేసుకుని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు. అపోలో సంస్థను ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన డా. ప్రతాప్ సి. రెడ్డి సేవలను కొనియాడారు. ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఐఐటీ తిరుపతి-అపోలో వర్సిటీ మధ్య ఎంఓయూ కుదిరిందని, సంయుక్త పరిశోధనలకు సహకారం అందిస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా.హెచ్.వినోద్ భట్ వార్షిక నివేదికను సమర్పిస్తూ అకాడెమిక్ పురోగతి, పరిశోధన విజయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను వివరించారు. అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డా.ప్రీతా రెడ్డి విద్య-ఆరోగ్య రంగాల్లో నైపుణ్యంతో కూడిన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డా.సునీత రెడ్డి యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన వందలాది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గోల్డ్ మెడల్స్ అందజేశారు. పట్టభద్రులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అపోలో నాలెడ్జ్ సిటీ సీఈఓ శివరామకృష్ణన్ వెంకటేశ్వరన్, ప్రో-చాన్సలర్ డా.రవి రాజు టి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, డీన్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**అస్త్రా క్రీడా సముదాయం ప్రారంభం**

అపోలో నాలెడ్జ్ సిటీ ప్రాంగణంలో 'అస్త్రా-అపోలో స్పోర్ట్స్ అండ్ రిక్రియేషనల్ అరేనా'ను శనివారం మధ్యాహ్నం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ప్రీతా రెడ్డి హాజరయ్యారు. అస్త్రా ప్రధాన క్రీడా సముదాయంతో పాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్ మైదానాలను ప్రారంభించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు కీలక పాత్ర ఉందని, ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు అవసరమని డా.ప్రీతా రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుకు డిజిటల్ రూపం హర్షనీయం

**- ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్న రవికుమార్**

**- చిత్తూరు జిల్లాలో కార్యవర్గం ఏర్పాటు**



**చిత్తూరు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** డిజిటల్ పదును దాల్చిన సమాచార హక్కు జీవో 25తో ఆన్‌లైన్ దరఖాస్తులకు మార్గం సుగం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని జీవో ద్వారా సమాచార హక్కు చట్టానికి డిజిటల్ రూపం ఇవ్వడం పట్ల ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్(ఆర్టిఐ) వ్యవస్థాపక అధ్యక్షులు పొన్న రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా పొన్న రవికుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసి) సహకారంతో రూపొందించిన ఆర్టీఐ ఆన్‌లైన్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఇకపై పౌరులు ఇంటి నుంచే తమ స్మార్ట్‌ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకొనే వెసులుబాటు ఉంటుందన్నారు. ఇది సామాన్యుడికి గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరుడే ప్రభువని, ప్రభుత్వ వ్యవహారాలపై ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందన్నారు. సుప్రీంకోర్టు పలుమార్లు సమాచార హక్కు పౌరుడి ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసిందని, ఆ ఆదేశాల స్ఫూర్తితో రూపొందిన ఈ పోర్టల్ ద్వారా ఇకపై ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం లభించిందన్నారు. దేవాదాయశాఖ సహా అన్ని ప్రభుత్వ విభాగాలు సమాచారాన్ని సమయానికి అందించాల్సిందేనని సంబంధిత జీవో 25 స్పష్టం చేస్తోందన్నారు. డిజిటల్ వ్యవస్థతో కలిగే ప్రయోజనాలు దరఖాస్తు ఏ అధికారి వద్ద ఉందో, ఏ దశలో ఉందో మొబైల్ సందేశం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిర్ణీత గడువు 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వకపోతే సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్ అలర్ట్ జారీ చేస్తుందని, ఇందుకు సంబంధిత నోడల్ అధికారి బాధ్యత వహించి 5 రోజుల్లోపు దరఖాస్తును సంబంధిత శాఖకు పంపాల్సి ఉంటుందన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న వర్గాలకు రుసుము లేదని, తెల్ల రేషన్ కార్డు అప్‌లోడ్ చేస్తే ఉచితంగా సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అధికారులకు ప్రజలకు, మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారుల పనితీరును జవాబుదారీతనం, పారదర్శకంగా జరిగేలా ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ పనిచేస్తుందని తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్ రాజు, సుందరం, వెంకటరెడ్డి, చిత్తూరు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని కలిసిన ఎం.మహేష్ స్వేరో



**తవణంపల్లి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేంద్ర విమానయాన శాఖ మంత్రి వర్యులు, శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు పూతలపట్టు నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఆయన్ని మాజీ మంత్రి శ్రీమతి గల్లా అరుణకుమారి స్వగృహంలో నియోజకవర్గం జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో బృందం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో మాట్లాడుతూ యువ నాయకుడు, కోట్లాదిమంది యువతీ యువకులకు, ఔత్సాహిక రాజకీయ నాయకులకు, తన గొప్ప వాక్చాతుర్యంతో, మంచి ఆహార్యంతో అందరికి ఆదర్శంగా నిలుస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలవడం చాలా ఆనందంగా ఉందని, పార్లమెంట్లో ఆయన మాట్లాడే తీరు దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలకి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిందని తెలిపారు. ఆయన సారథ్యంలో దేశవ్యాప్తంగా విమానయాన శాఖ మరింత రెట్టింపు స్థాయిలో మెరుగ్గా అభివృద్ధి చెందుతుందని, ఇది కూటమి ప్రభుత్వానికి, తెలుగు ప్రజలందరికీ హర్షనీయమని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అజిత్ శ్రీరాముల, యువరాజ్ స్వేరో, హర్ష రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం

**- సింగల్ విండో చైర్మన్ గుత్తి కొండ త్యాగరాజు**



**ములకలచెరువు, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనుల కోసం కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో శ్రీకారం చుట్టుతోందని సింగల్ వెంట్ చైర్మన్, టిడిపి నాయకులు గుత్తికొండ త్యాగరాజు అన్నారు. మండలం లోని దేవుళచెరువు పంచాయతీ, కాలవండ్లపల్లి నందు ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయి. సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం గురించి పట్టించుకోకుండా పోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామాలలో సీసీ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎర్రం రెడ్డి, బల్లాపురం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 'పోలీస్' పహారా

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - విద్యార్థులకు ఎస్పీ ఆల్ ది బెస్ట్**



**మదనపల్లె, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లాలో సోమవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన పరీక్షల నిర్వహణపై కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులుగా చేరడం నిషిద్ధం అని హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాలకు సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనను అతిక్రమించే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యాసంస్థలకు సూచించడం జరిగిందన్నారు. మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ వంటి చర్యలకు పాల్పడే వారిపై, వారికి సహకరించే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, బ్లూటూత్, ఇయర్ బడ్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలిచ్చామన్నారు. పరీక్షా కేంద్రాల బయట నిలబడి విద్యార్థులకు జవాబులు చెప్పడం లేదా సంజ్ఞలు చేయడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. పరీక్షలు మీ భవిష్యత్తుకు బంగారు బాటలు అని క్రమశిక్షణతో, స్వయంకృషితో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి అని పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు ప్రజలు, విద్యాసంస్థలు సహకరించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కోరారు.



## అన్నమయ్య జిల్లా

## ఆంగ్లేయులు వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు నరసింహారెడ్డి

**- ఉయ్యాలవాడ వర్ధంతిలో వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ రెడ్డి**



**మదనపల్లె,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బ్రిటిష్ దుష్ట పాలనపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటం, సాహసం, స్ఫూర్తి, దేశ సేవ నేటికి ఆదర్శనీయమని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సీమలో సాయుధ పోరాటం చేసిన తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె టౌన్,అవెన్యూ రోడ్డు వైయస్సార్ సిపి కార్యాలయంలో మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం ప్రముఖులు కనుగొండ మద్దిరెడ్డి, నాగభూషణం రెడ్డి, డైరీ డే చంద్రా రెడ్డి, మయూరి రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శేషారెడ్డి తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన కొత్త భూసేకరణ విధానాలు, పాలెగాళ్ళ వ్యవస్థను రద్దుచేసి రైతులపై శిస్తు పేరుతో అధిక పన్నుల భారం వేయడంపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తీవ్రంగా పరిగణించి తిరుగుబాటు చేశారు. నాటి బ్రిటిష్ పాలకుల అణిచివేతను ఎదురించి, ఎదురొడ్డి నిలిచిన సాయుధ పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. నమ్మిన వారే నమ్మకద్రోహం, వెన్నుపోటు వల్ల బ్రిటిష్ వాళ్లకు చిక్కడం వారి ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజల్లో భయాందోళన కలిగించడానికి వేల మంది చూస్తుండగా బహిరంగ ఉరిశిక్ష విధించి ఆయన తలను 30 సంవత్సరాల పాటు ఉరి కొయ్యకు వేలాడ దీసారంటే బ్రిటిష్ వారిని ఎంత భయపెట్టారో తెలుస్తోందన్నారు. నరసింహారెడ్డి శౌర్యం,వీర పరాక్రమం తెల్ల దొరలపై ఆయన చేసిన సాహస పోరాటం తెలుగువారి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని కొనియాడారు. నరసింహారెడ్డి మరణం తర్వాత ఆయన చేసిన పోరాటం నేటికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు రామమోహన్ రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, శేషారెడ్డి,ఆవుల మల్లికార్జున,చెన్నకృష్ణ, మహేష్ గ్రానైట్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయంలో ఘనంగా హ్యాపీ సండే



**మదనపల్లె,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మెప్మా కార్యాలయంలో ఘనంగా హ్యాపీ సండే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రతి రెండవ ఆదివారం రోజు హాస్టల్ విద్యార్థుల కోసం హ్యాపీ సండే కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హ్యాపీ సండే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఒత్తిడి లేకుండా గడిపేందుకు ప్రభుత్వం ఈ హ్యాపీ సండే ప్రోగ్రాంను రూపొందించిందన్నారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీయాలని, ప్రభుత్వం మీకు అన్ని వసతులు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.ప్రమీల, మదనపల్లెడి ఈ శ్రావణి, సిఓ, మెప్మా ఆర్పీలు, విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ బాలికలు, ఎపి ఎస్‌డబ్ల్యూ పిఆర్ఎస్ విద్యార్థులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులకు ప్రభుత్వాలు సబ్సిడీ పథకాలను అందించాలి

**- రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ డిమాండ్**



**మదనపల్లె, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గత నాలుగు ఏళ్ళగా మదనపల్లె జిల్లా కోసం బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేయడం జరిగిందని, అది జరగక పొగా అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్చడం జరిగిందని రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ అన్నారు. రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పేరును శ్రీకృష్ణదేవ రాయల జిల్లాగా పెట్టాలని కోరుతూ బిసి రాష్ట్ర మంత్రి జనార్దన్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులకు, కూటమీ పార్టీల నాయకులకు, మదనపల్లి ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అయితే బలిజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసు కోకుండా అన్నమయ్య జిల్లాకు మదనపల్లె అన్నమయ్య జిల్లాగా మార్చడం అంటే బలిజ సామాజిక వర్గాన్ని చులకన చేయడమే అన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లె నందు మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడి సబ్సిడీ రుణాలు అందించే గట్టి ప్రయత్నం చేయాలని కోరారు. నేతన్నలకు చిన్న తరహా పరిశ్రమలు, హ్యాండ్లూమ్స్, పవర్ లూమ్స్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎం ఎస్ఎం ఈ కింద సబ్సిడీ రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులతో మదనపల్లె ను ఐటి హబ్‌గా ఏర్పాటు చేసేందుకు యువతకు విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విదేశాలు ఇతర రాష్ట్రాల్లో అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతన్నకు అండగా నిలిచేందుకు పల్ప్ తయారీ యూనిట్లను నెలకొల్పాలన్నారు. యువత, విద్యార్థులు, రైతులకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం తో వ్యసనాలకు బానిసై కుటుంబాలకు దూరమవుతున్నారని గుర్తు చేశారు. స్వల్ప కాలంలో ఆదాయం పెంపొందించే విధంగా నియోజక వర్గంలో చేతివృత్తులు, స్వయం ఉపాధి రంగాల్లో యువతను, నిరుద్యోగులను ప్రోత్సహించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ వర్ధంతి



**కలికిరి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతిని పుర స్కరించుకుని ధరణి హోటల్ ఆవరణలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, నరసింహారెడ్డి 1847లో ఆంగ్లేయుల నిరంకుశ పాలనను ఎదిరించి ప్రాణాలర్పించిన వీరుడు అని కొనియాడారు. రాయలసీమలో పాలెగాళ్ళుగా గుర్తింపు పొందిన నరసింహారెడ్డి, 66 గ్రామాల నొస్సం సంస్థాన పాలెగానిగా ఉన్నారు. ఈస్టిండియా కంపెనీ భరణం నిలిపివేయడంతో, 1846లో కోయిలకుంట్ల తహసీల్దారిపై దాడి చేసి అతనిని హతమార్చారు. పోలీసులు తీవ్రంగా గాలించి, చివరకు 1846 అక్టోబర్ 6న నరసింహారెడ్డిని పట్టుకొని, 1847 ఫిబ్రవరి 22న బహిరంగంగా ఉరి తీశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, త్వరలో కలికిరిలో నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ తెలుగు భాషా అధికార ప్రతినిధి, వెంకటేశ్వర యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కవి రచయిత డా.వేంపల్లి అబ్దుల్ ఖాదర్, విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి, కాటా పురుషోత్తం రెడ్డి, ఎర్రబల్లి జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అమర నాథ రెడ్డి, విశ్రాంత ఆర్.టి.సి కంట్రోలర్ వెంకట రమణా రెడ్డి, కొమ్మేపల్లి రాజారెడ్డి, గిరినాథ రెడ్డి, చింతల వేణుగోపాల్ రెడ్డి,రంజిత్ కుమార్ రెడ్డి, బావాజీ, వెంకి, ప్రభాస్ కుమార్, డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయండి: ఎస్టీయు




**మదనపల్లె, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్లకు,మేనిఫెస్టో చెప్పిన హామీలు అమలు కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం దశల వారి ఉద్యమ కార్యచరణలో భాగంగా ఫిబ్రవరి 25న ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయు అన్నమయ్య జిల్లా రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయు జిల్లా కార్యాలయం నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటన విడుదల చేస్తూ 12వ వేతన సవరణ సంఘం(పిఆర్సీ) రిపోర్టు వచ్చేవరకు 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్, గ్యారెంటీ పెన్షన్ స్కీంలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగులో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని, పిఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు విడుదల చేయాలని, 2025లో బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలనే డిమాండ్లతో ఫిబ్రవరి 25న విజయవాడలో జరిగే మెగా ధర్నాకు జిల్లాలోని ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు అంకం శివారెడ్డి, పోకల మధు సూదన, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కడియాల మురళి, రాష్ట్ర కార్యదర్శి మోహన్, రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రాజారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మోహన్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మిట్స్ వర్సిటీలో కాలుష్య నియంత్రణపై అవగాహన

**- ముఖ్యఅతిథిగా హాజరైన పర్యావరణ ఇంజనీర్ కె.సుధ**




**మదనపల్లె /కురబలకోట, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ అమెరికన్ సొసైటీ అఫ్ సివిల్ ఇంజనీర్స్ స్టూడెంట్స్ చాప్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,కడప వారి ఆధ్వర్యంలో ఆదివారం కాలుష్య నియంత్రణ–మనందరి బాధ్యత అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలుష్య నియంత్రణ మండలి కడపకు చెందిన పర్యావరణ ఇంజనీర్ కె.సుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలుష్య నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మరియు రీసైక్లింగ్ ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. సాంకేతికంగా అభివృద్ధి చెందడం ఎంత ముఖ్యమో అంతే బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాలుష్యం పెరిగితే అనేక వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, కరోనా వంటి మహమ్మారులు కూడా పర్యావరణ అసమతుల్యతకు ఉదాహరణలన్నారు. విద్యార్థులకు శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం వంటి వివిధ రకాల కాలుష్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీన్–స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్, విభాగాధిపతి డాక్టర్ విజయ్ కుమార్ నటేశన్,డాక్టర్ ఏ.వి పవన్ కుమార్, యూనివర్సిటీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల విద్యకు 'పీరియడ్' అడ్డంకి కాకూడదు



**కడప,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బాలికల ఆరోగ్యం ఋతుక్రమ పరిశుభ్రతపై ఉన్న అపోహలను తొలగించేందుకు కడప శివారులోని రామానేంజ పురంలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 'రూరల్ రివైవ్' సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి అగస్త్య రెడ్డి రాచమల్లు నేతృత్వంలో జరి గిన విద్యార్థి ఆధారిత చొరవ ద్వారా 6వ తరగతి పైబడిన విద్యార్థులకు ఋతు చక్రంపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 'రూరల్ రివైవ్' ప్రతి నిధులు బాలి కలకు పునర్విని యోగపరచదగిన వస్త్ర ప్యాడ్ల తయారీలో శిక్షణ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల శానిటరీ ప్యాడ్లు కొనలేక ఇబ్బంది పడే విద్యార్థినులు, ఇతరుల సహాయం లేదా దానాలపై ఆధారపడకుండా తమ ఆరోగ్యాన్ని తామే కాపాడుకునేలా ఈ నైపుణ్యాన్ని నేర్పించడం విశేషం.

## ఎంబిఏ విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచుకోవాలి

**- విశ్వంలో ది ఇన్‌సైట్ ఎక్స్ఛేంజ్-కన్వేయువర్ కంటెంట్**



**మదనపల్లె/కురబలకోట, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం వారిచే ఇన్సైట్ ఎక్స్ఛేంజ్–కాన్వే యువర్ కంటెంట్ అంశంపై గ్రూప్ డిస్కషన్స్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో– ఆర్డినేటర్ టి.బాలభారతి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనల మార్పిడి, అభిప్రాయాలను ప్రభావవంతంగా వ్యక్తపరచి తద్వారా తమ ఆలోచనలు, సృజనాత్మకత మరియు జ్ఞానాన్ని పెంచుకోవచ్చని తెలుపుతూ వివిధ సమకాలీన అంశాలపై చర్చించడం ద్వారా కమ్యూనికేషన్, నాయకత్వం మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం విభాగాధిపతి డాక్టర్ జి.ఎల్.మీనా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్ ఉద్యోగావకాశాలకు అవసరమైన వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేస్తుందని తెలుపుతూ ఇంకా కమ్యూనికేటివ్ స్కిల్స్‌ను బాగా నేర్చుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ది ఇన్‌సైట్ ఎక్స్ఛేంజ్–కన్వే యువర్ కంటెంట్ అంటే వివిధ సమకాలీన అంశాలపై చర్చించడం ద్వారా కమ్యూనికేషన్, నాయకత్వం, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచుకోవాలని తెలుపుతూ ఇంకా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, భవిష్యత్ ఉద్యోగావకాశాలకు అవసరమైన వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, డీన్ డాక్టర్ బి.శంకర్ నాయక్ ఎంబిఏ హెచ్ఓడి డాక్టర్ జి.ఎల్.మీనా, కో–ఆర్డినేటర్ టి.బాలభారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వ్యతిరేక తొలి సాయుధ పోరాట యోధుడికి నివాళులు

**- యువతకు స్ఫూర్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం: ఆర్డీవో**




**మదనపల్లె,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నేటి యువతకు స్ఫూర్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో యువజన సర్వీసుల శాఖ, జిల్లా పర్యాటక శాఖ వారి సంయుక్త అధ్వర్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ముఖ్య అతిథిగా మధుసూదన రావు పాల్గొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ.. 1846లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కర్నూలు ప్రాంతంలో సాయుధ పోరాటం ప్రారంభించి స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది పలికిన తొలి వీరులలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ఒకరని తెలిపారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి భావం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ అధికారి నాగభూషణం, యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బారావు, శ్రీ కృష్ణ విద్యాసంస్థల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, ఏపీ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన,యువజన సర్వీసుల శాఖ అన్నమయ్య జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నారాయణ, శ్రీ కృష్ణ విద్యాసంస్థల విద్యార్థినీలు ,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దీప్తిని రగిల్చిన రేనాటి వీరుడు ఉయ్యాలవాడ



**కడప, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మనలో పారతంత్ర్యాన్ని పారద్రోలి స్వాతంత్ర్య దీప్తిని రగిల్చిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని స్మరించుకోవడం మన కర్తవ్యమని వైయస్సార్ కడప జిల్లా రచయి తల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో ఆ సమితి కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి 179వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి 11 ఏళ్ల ముందే తెల్లవారిపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన స్వాతంత్ర వీరుడు ఉయ్యాలవాడని, తెల్ల దొరలను ఎదిరించి ముప్పతిప్పలు పెట్టిన నరసింహారెడ్డిని ఉరి తీసినా నేటికీ ప్రజలు ఆయనను స్మరించుకుం టూ పాటలు పాడుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి వసతి గృహం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# బాగా నిద్రపోవడానికి కారణాలు ముఖ్యమైనవి

## - నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి టిప్స్



జీవనశైలి కోచ్ ల్యూక్ కౌటిన్హో ప్రకారం, "నిద్ర మన శరీరంలో ప్రతీ కణాలకు విశ్రాంతికి అవసరం అవుతుంది మరియు నిద్ర జీవితానికి సహమైనది మరియు అవసరమైనది. మన శరీరానికి మరియు మనసుకు సహజమైన నిద్ర, విశ్రాంతి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. దానికి మందులు, కెఫిన్ లేదా సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికీ భర్తీ చేయలేవు. " 1. ఒక రోజు కూడా బాగా నిద్రపోకపోవడం మిమ్మల్ని ఆరోజంతా కష్టమైందిగా చేస్తుంది నిపుణుల ప్రకారం, మీకు మంచి నాణ్యమైన నిద్ర రాకపోతే ఆ రోజంతా కూడా మిమ్మల్ని నిద్రలేమి గురి చేస్తుంది. రాత్రిపూట నాణ్యమైన నిద్ర కోసం పగటిపూట నిద్రపోవడం సరిపోదు. నిద్ర తక్కువగా ఉండటం వల్ల మీరు రోజంతా అలసట, నీరసం,చిరాకు అనుభూతి చెందుతారు. 2. బాగా పని చేయడానికి బాగా నిద్రపోవడం ముఖ్యం రోజులలో మీరు మంచి నిద్ర పొందలేకపోతున్నారని తెలుసుకోండి, మరుసటి రోజు మీరు తాజాగా,శక్తివంతంగా అనుభూతి చెందడంలో విఫలమవుతారు మరియు ఇది మీ పని పనితీరుపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది.

3. వైద్యం , పునరుజ్జీవనం కోసం నిద్ర అవసరం మీరు నిద్రపోతున్నప్పుడు చాలా వైద్యం, కోలుకో వడం జరుగుతుందని కౌటిన్హో చెప్పారు. మీరు నిద్రను వదిలివేయడం ద్వారా లేదా బాగా నిద్రపోకుండా మీ శరీరానికి ఎక్కువ పనిభారం పెడుతారు. నిద్ర మీ మెదడుకు కొంత విశ్రాంతి సమయాన్ని ఇస్తుంది, తద్వారా అది మరుసటి రోజు సమర్థవంతంగా పనిచేయగలదు. అదేవిధంగా, ఇది మీ జ్ఞాపకశక్తిని పెంచుతుంది, కణాల పునరుజ్జీవనాన్ని సులభతరం చేస్తుంది. మరుసటి రోజు మీ శరీర మానసిక మరియు శారీరక పనిని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. ఈ విధులు లేకుండా, మీ శరీరం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమవుతుంది మరియు ఇది మీకు వ్యాధుల ప్రమాదాన్ని కూడా కలిగిస్తుంది. 4. బాగా నిద్రపోకపోవడం అనవసరమైన బరువు పెరగడానికి దారితీయవచ్చు మీకు మంచి నిద్ర రాని ప్రతిసారీ, మీ శరీరం మరుసటి రోజు శక్తి వనరుల కోసం చూస్తుంది. ఇది స్వయంచాలకంగా మీ కోరికలను పెంచుతుంది మరియు చక్కెర, జంక్ మరియు కంఫర్ట్ ఫుడ,షుగర్-లోడెడ్ ఎనర్జీ డ్రింక్స్ మీద కోరికలను పెంచుతుంది. దాంతో శరీరంలో అనవసరమైన బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. 5 నిద్ర సరిగా లేకపోవడం నిద్ర రుగ్మతలు మరియు ఒత్తిడికి దారితీస్తుంది నిద్ర సరిగా లేకపోవడం వల్ల ఆరోగ్య ఫలితం సరిగా ఉండదు. ఇది బరువు పెరగడం మరియు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశ వంటి ఇతర మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన నిద్ర రుగ్మతలు రక్తపోటు, సక్రమంగా లేని హృదయ స్పందన, బలహీనమైన రోగనిరోధక శక్తి మరియు ఒత్తిడి హార్మోన్ స్థాయిల పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంటాయి.

**మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి చిట్కాలు**

మీ పడకగదిలో సౌకర్యవంతమైన, హాయిగా ఉండే వాతావరణాన్ని స ృష్టించండి. ఇది నిద్రకు అనుకూలంగా ఉండాలి. మీ మంచం నిద్ర కోసం మాత్రమే ఉండాలి, ఇతర కార్యకలాపాలు కొరకు ఉండకూడదు. చదవడం, టీవీ చూడటం మరియు సోషల్ మీడియాను బ్రౌజ్ చేయడం కూడా మీ మంచం మీద చేయకూడదు. మంచం సమయానికి గంట ముందు మీకు టీవీ, మొబైల్ , లాప్ టాప్, సిస్టమ్ స్క్రీన్ చూడకూడదని నిర్ధారించుకోండి. స్క్రీన్ సమయం పెరగడం మీ నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుంది.మీ నిద్రకు ముందే భారీ భోజనం తినడం మానుకోండి. రాత్రి భోజనం,మంచం సమయం మధ్య కనీసం రెండు గంటల ఖాళీ ఉండేలా చూసుకోండి.

**మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి చిట్కాలు**

రోజు ఆలస్యంగా కెఫిన్ తీసుకోకండి. రాత్రి బాగా నిద్రపోవడానికి పగటిపూట నిద్రపోకుండా ఉండండి. గాఢ నిద్ర కోసం స్థిర నిద్రవేళ దినచర్యను నిర్ధారించుకోండి. ప్రతిరోజూ ఒకే సమయంలో మేల్కొనండి మరియు నిద్రించండి. ఇది మీ నిద్ర చక్రం మీ సిర్కాడియన్ లయతో సమకాలీకరించడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది రాత్రి బాగా నిద్రించడానికి మీకు సహాయపడుతుంది.

రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయవద్దు ఎందు కంటే ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. ఈ చిట్కాలు మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడకపోతే, ఈ చిట్కాలు మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడకపోతే, వైద్యుడిని సంప్రదించండి.మీ మొత్తం ఆరో గ్యం, శ్రేయస్సులో బాగా నిద్రపోవడం ఒక

# వేసవి సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి సులభమైన హెయిర్ హాక్స్



మనం వసంత రుతువులోకి ప్రవేశించినప్పుడు, వేసవి ఇంకేతో దూరంలో లేదు. వేసవి కాలంలో వాతావరణంలో వేడి వల్ల చీకాకు, కోపం వస్తుంది, ఇది మీ జుట్టును కూడా దెబ్బతీస్తుంది. ఈ సీజన్లో సన్‌స్క్రీన్ మీ చర్మాన్ని రక్షిస్తుంది మరియు చర్మం ఆరోగ్యంగా ఉంచడంలో మీకు సహాయపడుతుంది, మీ జుట్టు విషయానికి వస్తే జుట్టును రక్షించడానికి కవచం ఉండదు. దాంతో మీ జుట్టు పెళుసుగా మారుతుంది మరియు సులభంగా జుట్టు తెగిపోతుంది. వేసవి కాలంలో జుట్టు పొడిగా, రఫ్ గా మారుతుంది. ఎక్కువగా జుట్టు పాడటం సాధారణం. వేసవి కాలంలో మీ అందాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎటువంటి దుస్తులు ధరించాలనే ఆలోచనలో మీరు ఇప్పటికే ఉన్నట్లైతే, మీరు ఇప్పటి నుండి సిద్ధం చేసుకుంటారు. అయితే, అలాగే మీ జుట్టును కూడా జాగ్రత్తగా చూసుకోవడానికి ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది, ఒక నెల లేదా అంతకన్నా ఎక్కువ కాలం, ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగినప్పటికీ, అవి మంచిగా కనిపించగలవు. వేసవి కాలం మీ అందాన్ని మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం 5 హెయిర్ హాక్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. చూద్దాం రండి.. హెయిర్ కట్ చేయండి మీరు మీ పొడవాటి జుట్టు అంటే మీకు ఎక్కువ ఇష్టమని మాకు తెలుసు, కాని మీరు వాటిని యుగాలలో కత్తిరించలేదనేది అవి రాలిపోవడానికి కారణం, మరియు చాలా తేలికగా బ్రేక్ అవుతాయి. మన జుట్టు మూలాల నుండి పెరుగుతుంది, జుట్టు చివరలు డ్రైగా మారి చిట్లిపోయే అవకాశం ఉంది, ఎక్కువ రోజులు జుట్టు కత్తిరించక పోవడం వల్ల జుట్టు చూడటానికి అందవిహీనంగా కనబడుతుంది. కాబట్టి మీ జుట్టు చూడటానికి అందంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి, కనీసం ప్రతి ఆరునెలలకోసారి జుట్టు చివర్లు కట్ చేయడం చాలా ముఖ్యం. మీ జుట్టు రాలేదని మీరు గమనించవచ్చు. జుట్టు కత్తిరించిన తర్వాత మరింత నిర్వహించగలుగుతారు. జుట్టుకు క్రమం తప్పకుండా నూనె రాయండి మన అమ్మలు, నానమ్మలు మన బాల్యం నుండి ఆరోగ్యకరమైన జుట్టుకు మంత్రాన్ని చెప్పారు, కాని మనం వాటి గురించి తెలుసుకోవడానికి , వినడానికి చాలా మొండిగా ప్రవర్తిస్తుంటాము. వేడి మీ జుట్టును దెబ్బతీస్తుంది మరియు వాటిని క్రమం తప్పకుండా నూనె రాయడం వల్ల అవి పోషకంగా మరియు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మీ నెత్తిమీద మరియు జుట్టు యొక్క పొడవుకు నూనెను సున్నితంగా వర్తించండి మరియు రాత్రిపూట వదిలివేయండి. ఉదయం మీ జుట్టుకు షాంపూ మరియు కండీషనర్‌తో తలస్నానం చేయాలి. మీరు కేవలం ఒక ఉపయోగంతో గణనీయమైన వ్యత్యాసాన్ని గమనించవచ్చు. జుట్టు చిట్లడం, జుట్టు రాలడం, ఫ్రిజ్ మరియు పొడిబారడం తగ్గించడానికి దీన్ని క్రమం తప్పకుండా చేయండి. మీ తలను కప్పుకోండి మీరు ఇంటి నుండి ఎక్కువ గంటలు, ముఖ్యంగా పగటిపూట బయటకు వెళ్ళినప్పుడు, మీ తలను కండువాతో కప్పడానికి ప్రయత్నించండి. ఇది వేడి కారణంగా ఇతర ఆరోగ్య సమస్యలను నివారించడమే కాక, మీ జుట్టును వేడి మరియు నష్టం నుండి కాపాడుతుంది. ధూళి, కాలుష్య కారకాలు మొదలైనవి కూడా మీ జుట్టు సమస్యలకు కారణం అవుతాయి. సహజమైన హెయిర్ మాస్క్ లు మీ చర్మం మరియు జుట్టును విలాసవంతం చేయడానికి మీ హెయిర్ ప్యాక్ లను సహజంగా ఉపయోగించుకోండి. మీ జుట్టుకు తరచూ గుడ్డు లేదా పెరుగు మరియు క్రీమ్ ఇతర సహజ హెయిర్ మాస్క్ లను వేయడం ప్రారంభించండి. ఇటువంటి సహజ హెయిర్ మాస్క్‌లు మీ జుట్టును పోషించుటకు మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. చవకైన హెయిర్ స్పా రొటీన్ కోసం మీ వంటగదిలోని పదార్థాలను ఉపయోగించండి. సరైన సాధనాలను ఉపయోగించండి - మీరు మీ జుట్టును చాలా తరచుగా స్టైలింగ్ చేయకుండా ఉండాలి. అయితే, మీరు చేసినప్పుడు కూడా, మీరు సరైన సాధనాలను ఉపయోగించాలి. మీ స్టైలింగ్ సాధనాలను (స్ట్రెయిట్నెర్స్, కర్లింగ్ చేయడానికి ఉపయోగించే హీటింగ్ టూల్స్ చాలా ఎక్కువ ఉష్ణోగ్రతతో ఉండటం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. శుభ్రమైన హెయిర్ బ్రష్ లేదా దువ్వెన ఉపయోగించండి మరియు ప్రతి 6 నెలలకు ఒకసారి వాటిని

# ఉదరం పొట్ట కరిగిపోవాలంటే ?
# రోజుకు గ్లాసు దోసకాయ రసం తాగాలి



బానపొట్ట ఎవరికి ఇష్టం ఉంటుంది? కానీ కొద్దిమంది మాత్రమే దానిని భరించగలరు. మన శరీరంలో పేరుకుపోయిన కొవ్వు మన పొట్ట చుట్టూ చేరి చాలా వికారంగా అందవిహీనంగా మార్చుతుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు కేంద్ర బిందువు అవుతుంది. శరీర సమతుల్యతను కాపాడుకోవడం కూడా చాలా అవసరం. పొట్ట చుట్టూ పేరుకు పోయిన కొవ్వును కరిగించడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తుంటాము. అయితే ఈ ఫ్యాట్ బర్నింగ్ లో కీరదోసకాయ ఒక అద్భుతమైన ఇంటి నివారణ అన్న విషయం మీకు తెలుసా. పొట్టచుట్టూ ఏర్పడ్డ కొవ్వు అనారోగ్యమే కాదు, అందాన్ని కూడా దిగజారుస్తుంది. కాబట్టి అలా జరగకుండా ఉండాలంటే ఇంట్లో సులభంగా తయారు చేసే కీరదోసకాయ జ్యూస్ ను ప్రయత్నించండి.

పొట్ట కొవ్వుకు కారణమేమిటి? నడుము చుట్టు కొవ్వు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. శరీరంలో నీటి శాతం, మలబద్ధకం, అధికంగా ఆహారం తీసుకోవడం, ప్రకోప ప్రేగు సిండ్రోమ్, ఉదర కొవ్వు నిల్వ, జీవరసాయన శక్తి, రసం హెచ్చుతగ్గులు, అధిక కొలెస్ట్రాల్ లేదా రక్తంలో గ్లూకోజ్ ముఖ్యకారణాలు. శరీరంలో పేరుకుపోయిన మలినాలను నిర్విశీకరణం చేయడం ఉదర కొవ్వును కరిగించడానికి, మొదట శరీరంలో పేరుకు పోయిన విష పదార్థాలను సాధ్యమైనంతవరకు నిర్విశీకరణం చేయాలి మరియు ఇది నిరం తరం జరగాలి. దోసకాయను ఆయుర్వేదంలో మూత్రవిసర్జనగా వందల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా దోసకాయ విత్తనాలలో, మూత్రవిసర్జన లక్షణాలు ఎక్కువగా ఉంటాయి మరియు శరీరంలోని నీరు పెద్ద మొత్తంలో నిల్వ చేసిన నీటిని విడుదల చేస్తుంది. ఇది కడుపు నొప్పిని తగ్గిస్తుంది మరియు కడుపు కండరాలను బలోపేతం చేస్తుంది. మలబద్ధకం ద్వారా పొట్ట చుట్టూ కొవ్వు బొడ్డు కొవ్వుకు మరో ప్రధాన కారణం మలబద్ధకం. నోటిలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థను మలబద్దకం నుండి రక్షించి, ప్రేగులను శుభ్రంగా ఉంచుతుంది మరియు మలబద్ధకం మరియు ఇతర వ్యాధుల నుండి కూడా రక్షిస్తుంది. కాబట్టి పొట్ట చుట్టూ కొవ్వు చేరకుండా ఉండాలనుకుంటే మలబద్ధకం సమస్య లేకుండా చూసుకోండి. కడుపులో మంట రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కడుపు మరియు ప్రేగు పూతల సాధారణంగా విరేచనాలు మరియు ఆమ్లత్వం వల్ల వస్తుంది. సాస్ లోని కొన్ని పోషకాలు కడుపు మరియు ప్రేగుల లోపలి భాగంలో సన్నని పొరను నిర్మించి మంట నుండి రక్షణ కల్పిస్తాయి.



కీరా జ్యూస్ తయారుచేసే విధానం బొడ్డు కొవ్వును కరిగించడానికి తేలికపాటి రసం తాగడం మంచిది. ఈ రసాలను రోజూ తీసుకోవడం వల్ల శరీర కాలుష్యాన్ని తగ్గించవచ్చు మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, బొడ్డు కొవ్వును కరిగించి స్థూలకాయానికి వీడ్కోలు చెప్పవచ్చు.

కీరా జ్యూస్ తయారుచేసే విధానం ఒక కప్పు నీటిలో ఎనిమిది నుండి పది పుదీనా ఆకులను వేసి మరిగించాలి. నీరు మరిగడం ప్రారంభమైన తర్వాత, దాన్ని తీయండి.ఐదు నిమిషాలు అలాగే ఉంచండి. కీరా జ్యూస్ తయారుచేసే విధానం మీడియం సైజు దోసకాయను పీల్ తీసి, పెద్ద ముక్కలుగా కట్ చేసి, బాగా కలపాలి. అందులోనే నిమ్మరసం రసం పిండాలి. ఇప్పుడు వేడి నీటిలో ఉడికించిన పుదీనా నీటిని కలపండి. ఒకటిన్నర లీటర్ల నీరు వేసి బాగా కలపాలి. మీకు నచ్చితే, తురిమిన అల్లం ఒక చిన్న చెంచా కలపవచ్చు. రోజంతా ఈ నీరు త్రాగాలి, లేదా రోజుకు మూడు సార్లు త్రాగండి మరియు రోజు చివరిలో పూర్తి చేయండి.

ప్రత్యామ్నాయ విధానం ... ఒక దోసకాయ, ఒక నిమ్మరసం, ఒక చెంచా అల్లం, కొన్ని కొత్తిమీర, రెండు పెద్ద చెంచాల రసం మరియు ఒక కప్పు నీరు రోజుకు రెండుసార్లు త్రాగాలి.

**గమనిక:** నిమ్మరసాన్ని ఒక స్పూన్ కలిపినప్పుడు, బరువు తగ్గించే ప్రయత్నాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయి. నిమ్మకాయ జీవరసాయన ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు శరీరం నుండి మలినాలను బహిష్కరించడానికి సహాయపడుతుంది.

# మేకప్ విషయంలో ఈ పొరపాట్లు ఎట్టి పరిస్థితిలో చేయవద్దు..



మేకప్ అనేది మహిళలకు వారి అందాన్ని పెంపొందించడానికి ఒక అద్భుతమైన మార్గం. ప్రతి స్త్రీకి ఒక కల ఉంటుంది, వారు నలుగురిలో ఉన్నప్పుడు అందంగా కనబడాలని అనుకుంటారు. అందరూ తమనే చూడాలని కోరుకుంటారు కాబట్టి ఆమె మేకప్ వేసుకోవడానికి ఇష్టపడుతుంది. కొంతమంది మేకప్ లేకుండా ఎప్పుడూ బయటికి వెళ్లరు. సినీ నటీమణులు కూడా దీనికి మినహాయింపు కాదు. ఆమె అందంలో సగం మేకప్ నుంచి వస్తుంది. కానీ మేకప్ వేసుకోవడం చర్మానికి మంచిది కాదు. మేకప్ పరికరాలలో లభించే కొన్ని హానికరమైన రసాయనాలు చాలా నష్టాన్ని కలిగిస్తాయి. మీరు మేకప్ చేయాలనుకుంటే మీరు చేయకూడని కొన్ని విషయాలను మేము మీకు చెప్పబోతున్నాము. దయచేసి దీన్ని చదవండి మరియు మేకప్ వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. శుభ్రపరచడం సరదా కాదు! మేకప్ తర్వాత మీరు బయటికి వెళితే, అప్పుడు దుమ్ము ఖచ్చితంగా ముఖం మీద పడుతుంది. ధూళి మరియు మలినాలు చర్మంపై పేరుకుపోతాయి. చర్మాన్ని శుభ్రపరచడం చాలా అవసరం. మీకు అవసరమైతే ముసుగు ఉపయోగించవచ్చు. మేకప్,శుభ్రపం చడం చర్మం పై పొరకు రక్షణ కల్పిస్తుంది. దుమ్ము మొటిమలకు కారణమవుతుంది. చర్మ సంరక్షణలో మేకప్ బాహ్య కారకం. ఇది దుమ్ము ధూళీ ఎదుర్కోవడానికి బాహ్య మూలకం. మేకప్ చర్మం యొక్క రంధ్రాలపై తిష్టవేసి మొటిమలకు కారణమవుతుంది. నిద్రించే ముందు మేకప్ తొలగించాలి నిద్రించే ముందు ముఖం మీద మేకప్ తొలగించడం అసౌకర్య అనుభూతి. మంచం, దిండు మరియు దుప్పటి ఇవన్నీ కూడా దుమ్ము ధూళీ ఎంతో కొంత ఉంటుంది. వీటిని రాత్రి సమయంలో మనం ఉపయోగించడం వల్ల ముఖంపై ఉన్న మేకప్ తోపాటు చర్మానికి హాని కలుగుతుంది. ఆ సమయంలో ఎక్కువ మేకప్ ఉంటే, అప్పుడు ఫౌండేషన్, లిప్ స్టిక్ పై ఉన్న బ్యాక్టీరియా లేదు దుమ్ము ధూళీ మీ పార్ట్నర్ కు కూడా వ్యాపిస్తుంది మరియు మీకు ఇబ్బందికరంగా అనిపించవచ్చు. అదేవిధంగా, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. మేకప్‌తో సంబంధం ఉన్న ఆయిల్ కంటెంట్ చర్మంలో మొటిమలకు కారణమవుతుంది. కొందరు తమ మొదటి డేట్ కు మేకప్ వేసుకోవాలని కోరిక కలిగి ఉండవచ్చు. మీ జీవిత భాగస్వామి మిమ్మల్ని మెచ్చుకుంటే ఈ కృత్రిమ సౌందర్యం అవసరం లేదు. జిమ్‌కు మేకప్ అవసరం లేదు వ్యాయామశాలకు వెళ్లి వ్యాయామం చేయడం చాలా చెడ్డ ఆలోచన. వ్యాయామం చేసేటప్పుడు అధిక చెమట (మీరు జలనిరోధిత అలంకరణ ధరిస్తే చింతించకండి). కానీ ఇది ఖచ్చితంగా చర్మానికి మంచిది కాదు. ఎందుకంటే ఇది చర్మంలో మొటిమలకు కారణమవుతుంది. వ్యాయామం చర్మాన్ని వేడి చేస్తుంది, సెబమ్ను మ ృదువుగా చేస్తుంది. రంధ్రాలను చర్మంలో మిళితం చేస్తుంది. దీనివల్ల ముఖం మీద మొటిమలు, బొబ్బలు వస్తాయి. ఎక్కువసేపు విమానంలో ప్రయాణిస్తే ఇది స్వల్ప-దూర విమాన ప్రయాణం అయితే మేకప్ సమస్య ఉండదు. మీరు సుదీర్ఘ ప్రయాణాన్ని కలిగి ఉంటే, మీరు నిద్రపోతున్నందున మీరు మేకప్ ధరించకూడదు. మేకప్ చేయవద్దు ఎందుకంటే ఇది విమానం క్యాబిన్ చర్మంలోని తేమను ఎక్కువగా గ్రహిస్తుంది. ఇది నిర్జలీకరణానికి కారణమవుతుంది. చర్మ సంరక్షణకు విమానంలో సమయాన్ని ఉపయోగించండి. మీరు ముసుగులు మొదలైనవి ఉపయోగించరు. ఇది మీ చర్మానికి మరింత నష్టం కలిగిస్తుంది.

# కమల్ హీరో... రజినీ విలన్?






సూపర్ స్టార్ రజినీకాంత్, లోక నాయకుడు కమల్ హాసన్‌ల కలయికలో 46 ఏళ్ల తర్వాత సినిమా రాబోతుండడం వాళ్లిద్దరి అభిమానులనే కాక దక్షిణాది సినీ ప్రేక్షకులందరినీ ఎంతో ఉత్సాహానికి, ఉద్వేగానికి గురి చేస్తోంది. కోలమావు కోకిల, డాక్టర్, బీస్ట్, జైలర్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాడు. రజినీ, కమల్ మంచి మిత్రులైనప్పటికీ.. వారి మధ్య దశాబ్దాలుగా వృత్తిపరమైన పోటీ ఉంది. అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్ సంగతీ చెప్పాల్సిన పని లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఈ ప్రోమోలో ఇద్దరూ నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు వ్యవహరించారు. అసలీ సినిమాలో హీరో ఎవరో చెప్పాలంటూ ఇద్దరు దర్శకుడు నెల్సన్‌ను ఇరుకున పెట్టేలా ప్రశ్నలు కూడా సంధించారు. కానీ ఆ ప్రశ్నకు ప్రోమోలో జవాబు మాత్రం ఇవ్వలేదు. ఐతే ఈ చిత్రంలో రజినీకాంత్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేస్తుండొచ్చు అనే చర్చ జరుగుతోంది. రజినీ, కమల్ ఇద్దరూ నెగెటివ్ రోల్స్ చేయడంలో ఎవరికి వాళ్లే సాటి. కెరీర్ ఆరంభంలో రజినీ విలన్ పాత్రలు చాలానే చేశాడు. 'రోబో' సినిమాలో నెగెటివ్ షేడ్స్‌ను అద్భుతంగా పండించాడు. ఇక కమల్ 'అభయ్' సినిమాలో హీరోగా, విలన్‌గా నటించాడు. 'కల్కి' చిత్రంలోనూ విలన్ పాత్ర చేసిన సంగతి తెలిసిందే. ఐతే కమల్‌ను మించి రజినీనే నెగెటివ్ క్యారెక్టర్‌ను బాగా చేయగలడన్నది స్పష్టం. అందుకే ఆయన పాత్రను కొంచెం నెగెటివ్ షేడ్స్‌తో తీర్చిదిద్ది ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రోమోలో ముందుగా కమల్‌ను చూపించి, పేరు కూడా తనదే ముందు వేయడం కూడా ఈ అనుమానాలను బలపరుస్తోంది. ఐతే బాల నటుడిగా ఐదేళ్ల వయసు నుంచే సినిమాలు చేయడం ద్వారా నటనలో రజినీ కంటే కమలే సీనియర్ కాబట్టి ఆయన పేరు ముందు వేసి ఉండొచ్చు, ఆయన్నే ముందు చూపించి ఉండొచ్చని.. అంతమాత్రాన ఆయనే హీరో అని.. రజినీ విలన్ అని ఒక అభిప్రాయానికి రావడం కూడా కరెక్ట్ కాదనే వాదన కూడా వినిపిస్తోంది. ఐతే ప్రోమో ద్వారా మూవీలో ఒక్కరే హీరోనా.. లేక ఇద్దరూ హీరోలుగానే కనిపించనున్నారా అనే చర్చను లేవనెత్తి ఈ సినిమాకు ఆరంభంలోనే కావాల్సినంత బజ్ తీసుకొచ్చాడు నెల్సన్.

# తెలుగు సినిమాలపై తాప్సీ మళ్లీ...



ముందు సౌత్ సినిమాల్లో నటించి, ఆ తర్వాత బాలీవుడ్‌లో స్థిరపడ్డ హీరోయిన్లు చాలామంది.. ఇక్కడి సినిమాలు, పరిస్థితుల గురించి విమర్శలు చేయడం చాలాసార్లు చూశాం. వాళ్లు నిజంగానే ఇక్కడ ఇబ్బంది పడి ఉండొచ్చు. కానీ ఏదైనా నచ్చనపుడు నో చెప్పే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా.. కెరీర్ అవసరాల దృష్ట్యా అప్పటికి అన్నింటికీ ఓకే చెప్పి తర్వాత విమర్శలు చేయడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. తెలుగులో చాలా వరకు గ్లామర్ పాత్రలే చేసి, బాలీవుడ్‌లోకి వెళ్లాక నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటించి పేరు సంపాదించిన ఇలియానా, తాప్సి లాంటి వాళ్లు.. తమను సౌత్ ఇండస్ట్రీ గ్లామర్ కోణంలోనే చూడడం మీద పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐతే గ్లామర్ రోల్స్ చేయడం ఇష్టం లేనపుడు వాటికి నో చెప్పి ఉండొచ్చనే ప్రశ్నలు తలెత్తుతాయి. వాటికి సమాధానం ఉండదు. ఇప్పుడీ చర్చంతా ఎందుకంటే.. తాప్సి తాజాగా మరోమారు తెలుగు సినిమాలు, సౌత్ ఇండస్ట్రీ మీద నెగెటివ్ కామెంట్స్ చేసింది. తెలుగు చిత్రాల్లో తనకు ఎదురైన చేదు అనుభవం గురించి మాట్లాడింది. ఒక సినిమా చిత్రీకరణ సందర్భంగా తనను ప్యాడిల్ బ్రా ధరించమని ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడించింది. దర్శకుడు దీని గురించి అసిస్టెంట్‌కు చెప్పడం, అతను కాస్ట్యూమ్స్ విభాగానికి చెప్పడం, వాళ్లు తనకు చెప్పడం.. ఇలా తనకు విషయం చేరిందని.. ఐతే తాను ప్యాడిల్ బ్రా ధరించాక అందరికీ తేడా స్పష్టంగా తెలిసిపోయిందని.. సెట్లో ఈ వ్యవహారం చాలా ఇబ్బందికరంగా మారిందని తాప్సి వ్యాఖ్యానించింది. ఇక సౌత్ సినిమాల్లో నడుం, బొడ్డు ఫాంటసీ గురించి కూడా తాప్సి కామెంట్లు చేసింది. సౌత్ ఫిలిం మేకర్స్‌కు, ప్రేక్షకులకు దాని మీద అంత మోజు ఎందుకో తనకు తెలియదని వ్యాఖ్యానించింది. కెమెరా ఫోకస్ ఎక్కువగా అక్కడే ఉంటుందని పేర్కొంది. అదే సమయంలో బాలీవుడ్‌కు హీరోయిన్ల క్లీవేజ్ మీద దృష్టి ఎక్కువ అని ఆమె కామెంట్ చేసింది. తాప్సి కీలక పాత్ర పోషించిన 'అస్సీ' సినిమా ఈ శుక్రవారం రిలీజై పాజిటివ్ రివ్యూలు తెచ్చుకుంది.

# ఎన్నిసార్లు చెప్పాలి.. సీనియర్ నటి అసహనం



90వ దశకంలో దక్షిణాది సినీ ప్రేక్షకులను ఒక ఊపు ఊపిన కథానాయిక.. మీనా. ఇటు తెలుగులో, అటు తమిళంలో ఆమె అప్పటి టాప్ స్టార్లందరితోనూ సినిమాలు చేశారు. స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. కెరీర్లో బిజీగా ఉండగానే ఆమె విద్యాసాగర్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడ్డారు. వీరికి ఓ అమ్మాయి పుట్టింది. తన పేరు.. నైనిక. తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ 'తెరి'లో ఆ పాప కీలక పాత్ర పోషించింది. ఐతే నాలుగేళ్ల కిందట మీనా కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. అనారోగ్యంతో ఆమె భర్త చనిపోయారు. ఐతే భర్త చనిపోయిన కొన్ని రోజులకే తాను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు వార్తలు రావడం పట్ల మీనా అప్పట్లో చాలా బాధ పడింది. కానీ ఈ రూమర్లు ఎంతకీ ఆగట్లేదు. భర్త చనిపోయిన నాలుగేళ్ల తర్వాత కూడా మీనా సింగిల్‌గానే కొనసాగుతుండగా.. ఆమె రెండో పెళ్లి గురించి మాత్రం వార్తలు ఆగట్లేదు. ఈ విషయంలో మీనా తాజాగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన రెండో పెళ్లి గురించి పదే పదే ఎందుకు పుకార్లు పుట్టిస్తున్నారంటూ ఆమె ప్రశ్నించారు. తాను లైమ్ లైట్లో ఉన్న మహిళను కావడంతో ఇలా అదే పనిగా వార్తలు పుట్టిస్తూ ఉంటారా అన్నారు. ఈ వార్తలు తనను ఎంతో బాధిస్తున్నాయని, తన పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్నారని మీనా పేర్కొన్నారు.

తనకు ఒక కూతురు ఉన్న విషయం మరిచిపోతున్నారని.. తను ఆన్ లైన్లో ఈ వార్తలు చూస్తుందని.. తనతో పాటు తన కుటుంబం మీద మానసికంగా ఈ వార్తలు ప్రతికూల ప్రభావం చూపుతాయని మీనా అన్నారు. తాము ఏదైనా ప్రచారం చేసి పబ్బం గడుపుకోవచ్చని కొందరు అనుకుంటారని.. కానీ ఇలాంటి వారిని కర్మ విడిచిపెట్టదంటూ మీనా తన అసహనాన్ని, ఆవేదనను బయటపెట్టారు. మీనా ఇన్నిసార్లు చెబుతున్నా తన రెండో పెళ్లి గురించి వార్తలు పుట్టిస్తున్న వాళ్లు ఆమె ఆవేదనను అర్థం చేసుకుని ఇకనైనా నెమ్మదిస్తారేమో చూడాలి. మీనా కీలక పాత్ర పోషించిన క్రేజీ సీక్వెల్ దృశ్యం-3 ఏప్రిల్ 2న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.



# బిజినెస్ న్యూస్



# రక్షణ రంగంలో అంతరిక్ష సాంకేతికత వినియోగంపై చర్చ



దిల్లీ: రక్షణ రంగంలో అంతరిక్ష సాంకేతికత వినియోగంపై భారత సైన్యంలోని ఉన్నతాధికార్లు, విధాన రూపకర్తలు, సాంకేతికత భాగస్వాములు, సంస్థల ప్రతినిధులు చర్చించనున్నారు. వచ్చే వారం దిల్లీలో జరగనున్న డిఫ్‌శాట్ నాలుగో ఎడిషన్ సదస్సు ఇందుకు వేదిక కానుంది. జాతీయ భద్రతలో అంతరిక్ష రంగ పాత్రపై ఫిబ్రవరి 24-26 వరకు మానేక్‌షా సెంటర్ వద్ద ఈ సదస్సు జరగనుంది. 'అంతర్జాతీయంగా 50కి పైగా దేశాలు మిలిటరీ లేదా డ్యుయల్ యూజ్ శాటిలైట్‌లను ఉపయోగిస్తున్నాయి. శత్రు దాడులను నిరోధించడం, ఎదుర్కొనే సన్నద్ధత విషయంలో అంతరిక్ష సాంకేతికత కూడా కీలకంగా మారింద'ని శాట్‌కామ్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఎస్ఐఏ) ఇండియా ప్రెసిడెంట్ సుబ్బారావు పావులూరి తెలిపారు. డిఫ్‌శాట్-2026 సదస్సులో సుమారు 20 దేశాల నుంచి 500 మంది పాల్గొననున్నారు. 20 మందికి పైగా వక్తలు, సుమారు 60 సంస్థల ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. కాగా.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇటీవల సమర్పించిన బడ్జెట్లో రక్షణ రంగానికి గణనీయంగా రూ.7.85 లక్షల కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సదస్సు జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. దేశ రక్షణ విషయంలో ముందస్తు సన్నద్ధత కోసం భారత్ భారీగా వెచ్చిస్తోందనడానికి ఈ కేటాయింపులే సంకేతమని ఎస్ఐఏ ఇండియా డైరెక్టర్ జనరల్ అనిల్ ప్రకాశ్ తెలిపారు

# ఏఐ కొలువుల్లో మెట్రో నగరాల జోరు



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) ఉద్యోగాల్లో మెట్రో నగరాలు దూసుకెళ్తున్నాయి. నౌకరీ.కామ్ పోర్టల్‌పై దాదాపు 70 శాతం ఏఐకు సంబంధించిన ఉద్యోగాలు.. బెంగళూరు, దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయిల్లోనే ఉంటున్నాయని స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ సీబీఆర్ఈ తాజా నివేదికలో వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి నౌకరీ పోర్టల్‌పై ఉన్న 64,500 క్రియాశీల ఏఐ ఉద్యోగ ప్రకటనలను విశ్లేషించి, ఈ నివేదికను వెలువరించింది. మొత్తం ఏఐ అనుబంధ ఉద్యోగాల్లో బెంగళూరు 25.4 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో దిల్లీ-ఎన్‌సీఆర్ (24.8%), ముంబయి (19.2%) ఉన్నాయి. నౌకరీ పోర్టల్‌లో ఏఐ కింద నమోదైన ఉద్యోగ లిస్టింగ్‌ల డేటాను మాత్రమే తీసుకున్నామని, దేశంలో మొత్తం ఏఐ ఉద్యోగాల మార్కెట్‌ను ఇది ప్రతిబింబించదని సీబీఆర్ఈ స్పష్టం చేసింది. ఏఐ ఉద్యోగాల మార్కెట్‌లో హైదరాబాద్ (12.5%), పుణె (9.6%), చెన్నై (6.4%), కోల్‌కతా (2.1%) వాటాలను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఏఐ విభాగంలో ప్రధానంగా ఇంజినీరింగ్ (సాఫ్ట్‌వేర్, క్వాలిటీ అస్యూరెన్స్), డేటా సైన్స్- అనలిటిక్స్, కస్టమర్ సేవలు, కార్యకలాపాల రంగాల్లో నియామకాలు జోరుగా సాగుతున్నాయి. పెద్ద సంఖ్యలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)లకు కేంద్రంగా ఉండటంతో ఏఐ ఉద్యోగాల్లో బెంగళూరు ఆధిపత్యం చెలాయిస్తోంది. 'ఏఐ అనేది ఇప్పుడు కేవలం ఒక చర్చాంశం కాదు. భారత ఆర్థిక వృద్ధిలో కీలక భాగం. అంతర్జాతీయ సంస్థలు మన దేశాన్ని కేవలం సేవా కేంద్రంగానే కాకుండా, సరికొత్త ఆవిష్కరణల హబ్‌గా చూస్తున్నాయి' అని సీబీఆర్ఈ ఇండియా ఛైర్మన్ అన్షుమన్ మ్యాగజైన్ పేర్కొన్నారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న తాజా ఉత్తీర్ణులు (ఫ్రెషర్స్)కు శుభవార్త. 2026 ప్రథమార్థం (జనవరి-జూన్)లో ఫ్రెషర్లను నియమించుకోవడానికి దాదాపు 73 శాతం కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని 'టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ కెరీర్ ఔట్‌లుక్' నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో నాలుగింట మూడు (73%) కంపెనీలు ఫ్రెషర్ల నియామకాలకు మొగ్గుచూపాయి. అంతక్రితం ఆరు నెలలతో పోలిస్తే ఇది 3 శాతం ఎక్కువ. దేశంలో పలు నగరాలు, పరిశ్రమలకు చెందిన దాదాపు 1051 కంపెనీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను వెలువరించారు.

నైపుణ్యాలకే పట్టం: ప్రస్తుతం కంపెనీలు కేవలం అకాడమిక్ సర్టిఫికేట్లను మాత్రమే చూడటం లేదని, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టు అనుభవం ఉన్న అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. కేవలం డిగ్రీ ఉన్న వారి కంటే, పని నేర్చుకుని నిరూపించుకున్న వారికే త్వరగా కొలువులు లభిస్తున్నాయి అని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ సీఈఓ శంతను రూజ్ తెలిపారు. రంగాల వారీగా చూస్తే.. రిటెయిల్ (91%), ఇ-కామర్స్, టెక్నాలజీ అంకుర సంస్థలు (90%), తయారీ (85%), పర్యాటకం, ఆతిథ్యం (77%) గిరాకీ లభిస్తోంది. రిటెయిల్‌లో డార్క్ స్టోర్ అసిస్టెంట్, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు మంచి గిరాకీ ఉంది. ఇ-కామర్స్, టెక్నాలజీ అంకుర సంస్థల్లో డిజిటల్ సేల్స్ అసోసియేట్, జూనియర్ వెబ్ డెవలపర్ స్థానాలకు ఆదరణ దక్కుతోంది. తయారీలో బ్యాటరీ అసెంబ్లీ టెక్నీషియన్, ఇన్వెంటరీ, లాజిస్టిక్స్ కో-ఆర్డినేటర్ స్థానాలకు ఎక్కువ గిరాకీ ఉంది. 84 శాతం ఫ్రెషర్ల నియామకాలతో దేశంలోనే అగ్రస్థానంలో బెంగళూరు నిలిచింది. ఇక్కడ ఐటీ, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, డిజిటల్ మార్కెటింగ్ విభాగాల్లో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ముంబయి (72%) రెండో స్థానంలో ఉంది. రిటెయిల్, ఎఫ్ఎమ్‌సీజీ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఇక్కడ అత్యధిక ఉద్యోగాలు లభిస్తున్నాయి. అప్రెంటిస్‌షిప్‌లకు ప్రాధాన్యం: డిగ్రీతో పాటు అప్రెంటిస్‌షిప్ చేసే సంస్కృతి పెరుగుతోందని, ముఖ్యంగా బెంగళూరులో 45 శాతం కంపెనీలు 'డిగ్రీ అప్రెంటిస్‌షిప్' అభ్యర్థుల పట్ల ఆసక్తి చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. విద్యుత్, ఇంధన రంగాల్లో గతంతో పోలిస్తే గిరాకీ 50 శాతం మేర పెరగడం విశేషం.

# సబ్బు, షాంపూ ధరలు ప్రియం



రోజువారీ వినియోగించే సబ్బులు, టూత్‌పేస్ట్-బ్రష్‌లు, షాంపూల వంటి ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ధరలను కంపెనీలు 5% వరకు పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయని సమాచారం. గతేడాది సెప్టెంబరులో వీటిపై జీఎస్‌టీ రేటును 12% నుంచి 5 శాతానికి తగ్గించడంతో, కంపెనీలు ఆమేర ధరలు తగ్గించాయి. ఇప్పటివరకు ఈ ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉంటూ వచ్చాయి. 'జీఎస్‌టీ రేట్ల కోత ప్రభావం ముగింపు దశకి వచ్చినట్లు ఉందని, తయారీదార్లు కొన్ని ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ధరలను 5% వరకు పెంచే పనిలో ఉన్నారని' ఆంగ్లపత్రికలు తెలిపాయి. కమొడిటీల ధరలు పెరగడం, రూపాయి క్షీణత కారణంగా, కంపెనీల మార్జిన్లపై ప్రభావం పడుతుండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. పెంచిన గరిష్ఠ విక్రయ ధర (ఎంఆర్‌పీ)లు ముద్రించిన ప్యాక్‌ల వస్తువులు తమకు సరఫరా అయినట్లు డిస్ట్రిబ్యూటర్‌లు చెబుతున్నారు. డిటర్జెంట్లు, తలనూనె, చాక్‌లెట్‌లు, నూడిల్స్, అల్పాహారంగా తీసుకునే పలు ఉత్పత్తుల ధరలు పెంచుతున్నట్లు సమాచారం. ప్రస్తుత త్రైమాసికంలో 2% ధరలు పెంచుతామని డాబర్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి మోహిత్ మల్హోత్రా పేర్కొన్నారు కూడా. 2026-27లోనూ ధరల పెంపు కొనసాగొచ్చని ఆయన తెలిపారు. గృహ సంరక్షణ ఉత్పత్తుల ధరల పెంపు త్వరలోనే ఉంటుందని.. ఇప్పటికే పెంచిన ధరలతో ఉత్పత్తులను మార్కెట్లోకి పంపించామని హిందుస్థాన్ యునిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) ముఖ్య ఆర్థిక అధికారి నిరంజన గుప్తా తెలిపారు. సర్ఫ్ ఎక్సెల్, రిన్, విమ్, డోమెక్స్ లాంటి గృహ సంరక్షణ విభాగ ఉత్పత్తుల ధరలను హెచ్‌యూఎల్ పెంచుతోంది. డిసెంబరు త్రైమాసికంలోనే టీ ధరలను కొంత మేర పెంచినట్లు టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ తెలిపింది.

## శ్రీ స్వయంభునేశ్వర కుమార స్వామి వారి సేవలో ఎంపి



**పూతలపట్టు,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తవణంపల్లి మండలం అరగొండలో వెలసిన అరగొండ శ్రీ స్వయంభునేశ్వర కుమార స్వామి ఆలయ ఆలయాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీ మోహన్, చూడ ఛైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అరగొండ శ్రీ స్వయంభునేశ్వర కుమార స్వామి ఆలయ ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొనేందు విచ్చేసిన అపోలో హాస్పిటల్స్ అధినేత ప్రతాప్ రెడ్డిని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 23 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కమిషనర్ ప్రజలను కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తిరుపతి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అర్జీదారులు ఇదివరకే దాఖలు చేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజాయ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సఅప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

**తిరుపతి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23వ తేదీన ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. తిరుపతి: 8712652679,చిత్తూరు: 7993147979, నెల్లూరు: 0861 2320427, అన్నమయ్య: 9440817449,కడప: 0856224 2457, కర్నూలు: 7382614308, నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350, శ్రీసత్యసాయి: 9963707847. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది.




## శివయ్యకు మంత్రపుష్ప నివేదన



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉమా సమేత చంద్రశేఖర స్వామికి వేద పండితులు మంత్రపుష్ప నివేదన సమర్పించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ధూర్జటి కళా ప్రాంగణంలో వేదసభను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వేద పండితులు వేద మంత్రాలను పఠించారు. ఆలయ అనువంశిక ప్రధాన దీక్ష గురుకుల్ స్వామినాథన్ గురుకుల్ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అనువంశిక ప్రధాన దీక్ష గురుకుల్ స్వామినాథన్, సంబంధం గురుకుల్ కు ఈవో బాపిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తల్లి బొజ్జల బృందమ్మ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**- టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్**



**తిరుమల, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో ప్రముఖుడైన శ్రీ అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్ తెలియజేశారు. తిరుమలలోని అనంతాళ్వార్ తోట (పురశైవారితోట)లో శ్రీ అనంతాళ్వార్ 972వ అవతార మహోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అనంతాళ్వార్ అవతార మహోత్సవాల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. భక్తి అంటే ప్రార్థన మాత్రమే కాదని, భక్తి అంటే సేవ అని నిరూపించిన మహానుభావుడు అనంతాళ్వార్ అని కీర్తించారు. 972 సంవత్సరాలుగా అనంతాళ్వార్ వంశీకులు శ్రీవారికి పుష్ప కైంకర్యం చేస్తున్నారని, వారి పరంపర ఎల్లప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం తిరుమల పెద్ద జీయర్ స్వామి, తిరుమల చిన్న జీయర్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.ఈ సందర్భంగా వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి–తన్నీరముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం–తిరునామం, తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ట, సహస్రనామార్చన వైభవం, తిరుమలలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్రభాతం–ఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్ వంశస్తులు వేంకట కృష్ణ స్వామి, భరద్వాజస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 26వ తేదీ నుంచి జనసేన సభ్యత్వ నమోదు

**- డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు ఈ నెల 26 నుంచి ప్రారంభమవుతుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. రెండు వారాలు పాటు జరిగే సభ్యత్వ నమోదులో అందురూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఆదివానం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జనసేన సభ్యత్వ నమోదుపై 50 డివిజన్ల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమై మార్చి 10తో ముగుస్తుందన్నారు. గత ఏడాది తిరుపతి నియోజకవర్గం 16,063 మంది సభ్యత్వంతో రాయలసీమలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు సమన్వయకర్తగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీ నియమించిందని ఆయన తెలిపారు. తిరుపతి పార్లిమెంట్ నియోజకవర్గాన్ని క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాయలసీమలోనే మొదటి స్థానంలో నిలపాలని ఆయన నాయకులను కోరారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు జనసైనికులు ఎదుర్కొని సభ్యత్వ నమోదు చేశారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆయన చెప్పారు. సాధకులు పార్టీ సానుభూతిపరులను, పవన్ కళ్యాణ్ అభిమానులను సభ్యత్వ తీసుకునేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, కార్పొరేటర్ దూది కుమారి, తిరుత్తణి వేణుగోపాల్, దూది శివ, జేకే రాయల్, ముక్కు సత్యవంతుడు, బాబ్జీ, ఆకుల వనజ, కీర్తన, శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు మురళీ, బాలిశెట్టి కిషోర్,సుధాకర్, రాజేష్ ఆచ్చారి, పోటుకూరు ఆనంద్, కూరపాటి సురేష్, నీలాద్రి, మైలు రాము, ఆర్కాట్ కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**తిరుమల,ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేంద్ర వ్యవసాయం రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులతో ఆశీర్వదించి పట్టువస్త్రం తీర్థప్రసాదాలు టిటిడి అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యాంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమ కార్యక్రమాల అమలు, కేంద్ర పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ఇరు మంత్రులు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, నిధులు మరియు వివిధ పథకాల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆదాయవృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతోందని కొనియాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు మంత్రులు ఆకాంక్షించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మైక్రో ఇరిగేషన్ పథకానికి సంబంధించిన కేంద్ర వాటా నిధుల విడుదల అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేసిన పథకాల కింద కేంద్ర వాటాగా మొత్తం రూ.695 కోట్లు రావలసి ఉందని తెలిపారు. ఈ నెలలో కేవలం రూ.50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, ఇంకా ?645 కోట్లు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కేంద్ర వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం మరో రూ.400 కోట్లు సెంట్రల్ షేర్ నిధులు విడుదల చేయవలసిందిగా కోరారు. ఈ నిధులను ఆర్ కే వి వై పిడిఎంసి పథకం ద్వారా మంజూరు చేయాలని మంత్రి అచ్చెన్న కోరారు. మైక్రో ఇరిగేషన్ విస్తరణ ద్వారా నీటి వనరుల సమర్థ వినియోగం, సాగు వ్యయాల తగ్గింపు, రైతుల ఆదాయవృద్ధి సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు, త్వరితగతిన నిధుల విడుదలకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## వేదోక్తం.. మంత్రపుష్పం నివేదనం

**- ఉత్సవ మూర్తుల వద్ద వేద పండితులు వేద పఠనం**



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చతుర్వేద పఠనంతో ధూర్జటి కళా ప్రాంగణం మార్మోగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలోని శ్రీ మేధో దక్షిణామూర్తి సన్నిధి వద్ద, సాయంత్రం ధూర్జటి కళా ప్రాంగణంలో వేద సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు రుగ్వేద, శుక్ల, కృష్ణ యజుర్వేద, సామవేద పారాయణాలను చేశారు. ఉమాదేవి సమేత చంద్రశేఖర స్వామికి నివేదన చేశారు. ఈవో బాపిరెడ్డి, అనువంశిక ప్రధాన దీక్ష గురుకుల్ స్వామినాధన్‌ను సత్కరించారు. ఆలయ వేద పండితులు, అర్చకులు ఈవో బాపిరెడ్డి, పాటు డిప్యూటీఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డిని సత్కరించారు.

## నేత్రానందం.. శయనోత్సవం





**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ముక్కంటి బ్రహ్మోత్సవాల్లో అత్యంత రమణీయమైనది.. శయనోత్సవం. ఈ విశేషాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి శ్రీ ఉమాదేవి సమేత చంద్రశేఖర స్వామికి విశేష పూజలు నివేదనలు సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత సోమ స్కందమూర్తికి నివేదనలు సమర్పిస్తారు. శయనోత్సవం మాత్రం గర్భాలయంలో కొలువుదీరిన శయనోత్సవ మూర్తులకు నిర్వహించడం విశేషం వెండి పల్లకిలో ఓవైపున చంద్రశేఖర స్వామి.. ఎదురుగా ఉమాదేవి.. ఇద్దరూ పల్లకిలో శయనోత్సవ మండపానికి తరలివచ్చారు. మండపాన్ని పుష్పాలతో ముస్తాబు చేశారు. దేవత మూర్తులకు సుగంధ పరిమళాలు వెదజల్లే యాలకులు లవంగాలు, జీడిపప్పు,బాదంపప్పు, తదితరాలతో మాలలు తయారు చేశారు. తొలుత శయనోత్సవ పల్లకిలో ఉమాదేవిని స్వామివారి ఆలయం వద్దకు తీసుకెళ్లారు అక్కడ నుంచి అమ్మవారి గర్భాలయంలో కొలువుతీరిన చంద్రశేఖర స్వామి ఉత్సవ మూర్తిని పల్లకిలో ఉంచి శివనామస్మరణలు భక్తుల జయ జయ ద్వానాల మధ్య అమ్మవారి ఆలయం వద్దకు తీసుకొచ్చారు.

## బ్రాహ్మణుల ఐక్యతకు అన్ని సంఘాలు కలవాలి

**- వైభవంగా దక్షిణాది బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక, షష్టిపూర్తి మహోత్సవాలు**



**తిరుపతి, ఫిబ్రవరి 22 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కరకంబాడి రోడ్డులోని ఉద్దండ గణపతి వేద పాఠశాలలో దక్షిణ భారతీయ బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక, షష్టిపూర్తి మహోత్సవాలు వైభవంగా జరిగింది. తిరుపతి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు డా.ఎన్ నరసింహచార్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్‌లు షష్టిపూర్తి మహోత్సవాలు ఎంతో వైభవంగా, శాస్త్రోక్తంగా సామూహికంగా నిర్వహించారు. తదనంతరం నూతన వధూవరుల వివాహ పరిచయవేదికలో దాదాపు 800 మంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేదిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాణి సదాశివమూర్తి, నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, గుడిపాల తహసిల్దార్ సీతారాం, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, ఏపిబిఎస్ఎస్ క్రమశిక్షణా మండలి అధ్యక్షులు కొత్తపల్లి అజెయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్లు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బ్రాహ్మణుల ఐక్యత చాటుకునే విధంగా అన్ని సంఘాలను కలపాలనే సదుద్దేశంతో ముందడుగు వేసి తిరుపతి జిల్లాలోని బ్రాహ్మణ సంఘాలను కలుపుతూ ఈ వేదికను ఏర్పాటు చేసినటువంటి జిల్లా అధ్యక్షులు నరసింహాచారికి, సహకరిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్, వీటికి అన్నిటికి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్న కొత్తపల్లి అజయ్ కుమార్‌ని అభినందించారు. తల్లిదండ్రులు నూతన వధూవరులను ఏకంచేస్తూ వారి జీవితానికి బంగారు భవిష్యత్తు కాయించేందుకు ఇటువంటి వివాహ పరిచయ వేదికలను సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. అలాగే రాష్ట్ర క్రమశిక్షణ మండలి, తిరుపతి బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అందరూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ప్రతి కార్యక్రమంలో పాల్గొని హైందవ ధర్మాన్ని చాటే విధంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ఎమ్మార్వో సీతారాం మాట్లాడుతూ వారందరినీ అభినందించి ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్లు ముకుందాపురం మహేష్, సింగరాజు నాగార్జున, డాక్టర్ చక్రపాణి, పాటి బండ మురళి శర్మ, రెడ్డిప్రకాష్, కృష్ణమూర్తి, బాలాజీ శర్మ, బాలాజీ రావు, మణికంఠ, శివకుమార్, తిరుపతి బ్రాహ్మణ సమాజం ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట పెరుమాళ్, బీమాస్ అశోక్, కొత్తపల్లి విజయ్ కుమార్, సురేష్ కుమార్, తులసి రామ్ శర్మ, శ్రీమతి హరిణి, మహిళా జిల్లా అధ్యక్షురాలు సంధ్యారాణి, వివిధ జిల్లాల నాయకులు, రాష్ట్ర ప్రతినిధులు, తల్లిదండ్రులు, నూతన వధూవరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press, D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027